



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 84 | శుక్రవారం 14 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 84 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 14 FRIDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00


## విశాఖ అభివృద్ధికి నేవీ సహకరించాలి: సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబుతో ఈస్టర్న్ నావల్ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ
- విశాఖ అభివృద్ధి, రక్షణ రంగ పరిశ్రమలపై ప్రధానంగా చర్చ
- రాష్ట్రానికి డిఫెన్స్ కంపెనీలు, స్టార్టప్‌లను ఆహ్వానించాలని నిర్ణయం
- నాలెడ్జ్, టూరిజం హబ్‌గా విశాఖ.. నావీ సహకారం కోరిన సీఎం
- నేవీ ప్రాజెక్టులకు అవసరమైన భూమి ఇస్తామని చంద్రబాబు హామీ



అమరావతి: సీఎం చంద్రబాబుతో తూర్పు నౌకాదళ కమాండింగ్-ఇన్-చీఫ్, వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా విశాఖ భవిష్యత్ ప్రణాళికల్లో నేవీ భాగస్వామ్యంపై ఇరువురి మధ్య కీలక చర్చ జరిగింది.ఈ సమావేశంలో వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా తూర్పు నౌకాదళ కార్యకలాపాలను ముఖ్యమంత్రికి వివరించారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా రక్షణ రంగంలో సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇద్దరూ చర్చించారు. స్వదేశీ నౌకా నిర్మాణం, సాంకేతికత అభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నేవీ నిర్వహించే ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందన గురించి కూడా ప్రస్తావనకు వచ్చింది.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "విశాఖ నగరం భవిష్యత్తులో అనేక అవకాశాలకు, ప్రతిష్ఠాత్మక సంస్థలకు కేంద్రంగా మారబోతోంది. ఇది ఫ్యూచర్ సిటీగా రూపుదిద్దుకుంటోంది. ఈ ప్రయాణంలో రాష్ట్ర ప్రభుత్వం, నౌకాదళం కలిసి పనిచేయాలి" అని అన్నారు. విశాఖను కేవలం నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగానే కాకుండా, అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిద్దేందుకు కూడా ప్రణాళికలు అమలు చేస్తున్నామని, దీనికి తూర్పు నౌకాదళం సహకారం అందించాలని కోరారు."నేవీ అంటే కేవలం యుద్ధ శక్తి మాత్రమే కాదు. వారి విజ్ఞానాన్ని, నైపుణ్యాలను ప్రజలకు, ముఖ్యంగా యువతకు చేరువ చేయాలి. నేవీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన పెరిగి, స్ఫూర్తి పొందుతారు" అని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఏపీ యువత రక్షణ రంగంలో చేరేందుకు చూపిస్తున్న ఆసక్తి సంతోషాన్ని కలిగిస్తోందని ఆయన అన్నారు. నౌకాదళం చేపట్టే వివిధ ప్రాజెక్టులు, ఇతర కార్యకలాపాలకు అవసరమైన భూమిని కేటాయిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు సీఎం హామీ ఇచ్చారు.

## ఢిల్లీ పేలుళ్లపై అనుచిత పోస్టులు.. 15 మందిని అరెస్ట్ చేసిన అసోం పోలీసులు, సీఎం సీరియస్ వార్నింగ్


- విద్వేష పోస్టులు పెట్టిన 15 మందిని అరెస్ట్ చేసిన అసోం పోలీసులు
- హింసను ప్రోత్సహిస్తే సహించేది లేదని సీఎం హెచ్చరిక
- అరెస్టయిన వారిలో కొందరి పేర్లను బయటపెట్టిన సీఎం



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కారు బాంబు పేలుళ్ల ఘటన దేశవ్యాప్తంగా విషాదం నింప గా, కొందరు మాత్రం దీనిపై పైశాచిక ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పేలుళ్లకు సంబంధించి సోషల్ మీడియాలో అనుచిత, అవమానకరమైన పోస్టులు పెట్టిన వారిపై అసోం ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. రాష్ట్రవ్యాప్తంగా 15 మందిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్వయంగా వెల్లడించారు.ఢిల్లీలోని ఎర్రకోట సమీప ంలో జరిగిన ఈ దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనను కీర్తిస్తూ పోస్టులు పెట్టిన వారిపై అసోం పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఈ ఉదయం సీఎం హిమంత బిశ్వ శర్మ ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు."ఢిల్లీ పేలుళ్లపై అవమానకరమైన పోస్టులు పెట్టినందుకు అసోంలో ఇప్పటివరకు 15 మందిని అరెస్టు చేశాం. నిన్న రాత్రి ఆరుగురిని అరెస్టు చేయడంతో ఈ సంఖ్య 15కి చేరింది" అని ఆయన తెలిపారు. అరెస్టయిన వారిలో బొంగైగావ్‌కు చెందిన రఫీజుల్ అలీ, హైలకండికి చెందిన ఫరీదుద్దీన్ లస్కర్, లఖింపూర్‌కు చెందిన ఇనాముల్ ఇస్లాం, ఫిరోజ్ అహ్మద్, బార్పేటకు చెందిన షాహిల్ షోమన్ సిక్దార్, రకీబుల్ సుల్తాన్, హోజైకి చెందిన నసీమ్ అక్రమ్, కమ్రూప్‌కు చెందిన తస్లిమ్ అహ్మద్, దక్షిణ సల్మారాకు చెందిన అబ్దుర్ రోహిమ్ మొల్లా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.హింసను కీర్తించే వారిపై అసోం పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని, ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆయన తన పోస్టులో స్పష్టం చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఎట్టి పరిస్థి తుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు.

## విశాఖ సదస్సుకు 3,500 మందితో భారీ భద్రత..


## వైసీపీ విష ప్రచారాన్ని సహించం: హోంమంత్రి అనిత



అమరావతి: విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. దాదాపు 3,500 మంది పోలీసులతో పటిష్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. భద్రత విషయంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడబోదని తేల్చిచెప్పారు. సదస్సుకు హాజరయ్యే ప్రతి వీఐపీ విమానాశ్రయంలో అడుగుపెట్టినప్పటి నుంచి తిరిగి వారి గమ్యస్థానాలకు చేరేంత వరకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే బాధ్యతను పోలీసు శాఖ తీసుకుందని అనిత వివరించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పూర్తి అప్రమత్తత ప్రకటించామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.తీవ్రవాదంతో పాటు "రాజకీయ ఉగ్రవాదం" పైనా తమ ప్రభుత్వం సీరియస్‌గా ఉందని మంత్రి అనిత వ్యాఖ్యానించారు. విశాఖ సదస్సుపై జగన్ బ్యాచ్ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని ఉపేక్షించేది లేదని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే ఇలాంటి చర్యలను కఠినంగా అణచివేస్తామన్నారు.గతంలో వలసలకు కేంద్రంగా ఉన్న ఉత్తరాంధ్ర, ఇప్పుడు పెట్టుబడులతో వలస వచ్చేవారికి గమ్యస్థానంగా మారుతోందని మంత్రి అనిత హర్షం వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన కంపెనీలు ఇప్పుడు తిరిగి వస్తున్నాయంటే దానికి "బ్రాండ్ సీబీఎన్", మంత్రి నారా లోకేశ్ కృషి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పట్టుదలే కారణమని ఆమె కొనియాడారు. వారి సమష్టి కృషితోనే రాష్ట్రానికి మళ్లీ మంచిరోజులు వచ్చాయని తెలిపారు.

## ఏపీకి మరోసారి భారీ వర్ష సూచన

- బంగాళాఖాతంలో నవంబర్ 17న కొత్త అల్పపీడనం
- 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక



అమరావతి: ఇప్పటికే ఏపీలో చలి తీవ్రతతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా, వాతావరణ శాఖ మరో కీలక హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. నవంబర్ 17, 18 తేదీల్లో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ శాఖ అధికారుల అంచనా ప్రకారం, నవంబర్ 17న ఆగ్నేయ బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది వేగంగా బలపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపారు. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, కోస్తా జిల్లాలు, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వర్షాలతో పాటు తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అద్భుతం: చంద్రబాబుపై జగన్ సెటైర్లు

- ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు
- 'క్రెడిట్ చోరీ స్కీం' అద్భుతంగా నడుస్తోందంటూ ఎద్దేవా
- వైసీపీ హయాంలో కట్టిన ఇళ్ల క్రెడిట్ కొట్టేస్తున్నారని విమర్శ
- ఇతరుల కష్టాన్ని చెప్పుకునేవాడు నాటకాల రాయుడు అని వ్యాఖ్య
- పచ్చి అబద్ధాలతో ప్రచారం చేసుకోవడం హేయమన్న జగన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య 'క్రెడిట్' వార్ తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇరు పక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు విజయవంతంగా "క్రెడిట్ చోరీ స్కీం" నడుపుతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.పేదల ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వం వాస్తవాలను పక్కనపెట్టి, తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోందని జగన్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "చంద్రబాబు గారూ.. మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుంది. ఇతరుల కష్టాన్ని తన గొప్పతనంగా చెప్పుకునేవాడు నాయకుడు కాదు. నాటకాల రాయుడు అంటారు" అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, నిర్మాణం ప్రారంభించిన ఇళ్లనే ఇప్పుడు తామే కట్టేశా మంటూ కూటమి ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని జగన్ విమర్శిం చారు. "గత 18 నెలల్లో పేదలకు ఒక్క గజం స్థలం సేకరించలేదు, ఒక్క సెంటు స్థలం ఇవ్వలేదు, ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాల్లో, మేం శాంక్షన్ చేయించిన ఇళ్లనే పట్టుకుని 'అన్నీ మేమే కట్టేశాం' అని పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. ఈ క్రెడిట్ చోరీ హేయంగా ఉంది" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రారంభించామని చెబుతున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటి పట్టా కూడా ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వలేదని జగన్ స్పష్టం చేశారు. "ఆ ఇళ్లలో 1,40,010 ఇళ్లు మా హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నాయి. మరో 87,380 ఇళ్లు స్లాబ్ లెవల్ వరకు, 66,845 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నవి కూడా మా హయాంలో మొదలైనవే. ఇవి కాకుండా అక్టోబర్ 12, 2023న ఒకేరోజు 7,43,396 ఇళ్ల గృహప్రవేశాలతో మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది" అని జగన్ గుర్తుచేశారు.తమ హయాంలో 31.19 లక్షల ఇళ్ల పట్టాలిచ్చి, 21.75 లక్షల ఇళ్లు శాంక్షన్ చేశామని జగన్ తెలిపారు. మిగిలిన 10 లక్షల ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాల్సింది పోయి, ఆ ఖాళీ స్థలాలను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. "ఒకరి కష్టాన్ని, ఒకరి ఐడియాను మీదిగా చెప్పుకోవడంలో, చివరికి పేదల ఇళ్ల స్థలాలను లాక్కోవడంలో మీకు మీరే సాటి" అంటూ విమర్శించారు. తన పోస్టుకు #CreditChorBabu అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించి చంద్రబాబుపై తన పోరాటాన్ని సోషల్ మీడియాలో ఉద్ధృతం చేశారు.


# జిల్లా లో పూర్తి స్థాయిలో నేర నియంత్రణ చేసేవిధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలి: ఎస్పీ బి.ఉమామహేశ్వర్

- గంజాయిని పూర్తి స్థాయిలో కట్టడి చేసేందుకు గతంలో విక్రయాలకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాలి
- రేషన్ అక్రమ రవాణా, కోడిపందాలు, పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఇతర అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి
- రోడ్డు ప్రమాదాలను కట్టడి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి
- చెడునడత కలిగిన వ్యక్తుల కదలికల పై నిరంతర నిఘా ఉంచాలి





రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 13 : చెడునడత కలిగిన వ్యక్తుల కదలికల పై నిరంతర నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలోని సమావేశ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. డీపీఓకి సంబంధించిన పెండింగ్ కరెంట్స్, పీజీఆర్ఎస్ సెల్‌కు సంబంధించిన పిటిషన్‌ల పరిష్కారానికి తీసుకున్న చర్యలు, విచారణ దశలో ఉన్న తీవ్రమైన నేరాలు, ఆస్తి సంబంధిత కేసులు, పోక్సో కేసులు, మహిళా సంబంధిత కేసులు, గంజాయి సంబంధిత కేసులు, పీడీ చట్టం అమలు, పెండింగ్‌లో ఉన్న ఎన్‌బీడబ్ల్యూ, సమన్లు, విచారణ దశలో ఉన్న కేసుల పురోగతి, రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలు, ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కౌన్సిలింగ్, డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, తీరప్రాంత భద్రత, పర్యాటకుల రక్షణకు తీసుకుంటున్న చర్యల తదితర అంశాల గురించి సమీక్షించారు. జిల్లా పరిధిలో ఎక్కడా గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వలన యువత, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. కనుక యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గతంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాలన్నారు. వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. వాహన తనిఖీలను ముమ్మరం చేయాలని, జిల్లా వ్యాప్తంగా అనుమానాస్పద ప్రదేశాల్లో కార్డన్ సెర్చ్‌లు నిర్వహించాలని చెప్పారు. ఇతర రాష్ట్రాలు, ముఖ్యంగా ఒడిశా వంటి రాష్ట్రాల నుండి జిల్లాలో వివిధ పనుల కోసం వచ్చే కార్మికులు నివసించే ప్రదేశాల్లో కూడా తనిఖీలు జరపాలని సూచించారు. నిర్మానుష్య ప్రదేశాలు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాలను డ్రోన్ల ద్వారా పర్యవేక్షించాలన్నరు. అటువంటి ప్రదేశాలు గంజాయి సేవించే వారికి అడ్డాలుగా మారతాయని, ఆ ప్రదేశాల్లో నిఘా ఉంచి వారిని అదుపులోకి తీసుకోవాలని, వారి ద్వారా గంజాయి సరఫరా వ్యవస్థకు సంబందించిన పూర్తి సమాచారం సేకరించాలని అధికారులను ఆదేశించారు.రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచాలని చెప్పారు. వారు ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఎవరైనా నేరాలకు పాల్పడతారని సమాచారం వస్తే వారికి ముందుగానే కౌన్సిలింగ్ నిర్వహించి, నేరాలు జరగకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. పాత నేరస్తుల పై నిరంతర నిఘా ఉంచితే వారు నేరం చెయ్యాలనే ఆలోచన వారికీ కలగదన్నారు. ఒక వేళా నేరం చెయ్యాలని ప్రయత్నించిన ఆదిలోనే కట్టడి చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి బేసిక్ పోలీసింగ్‌ను అనుసరిస్తూ విధులు నిర్వహించాలన్నారు. గతంలో నేరాలకు పాల్పడి ప్రస్తుతం కూడా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశమున్న వారిపై అవసరమైతే పీడీ యాక్ట్‌ను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.మహిళలకు సంబంధించిన నేరాలు, పోక్సో కేసుల దర్యాప్తు పురోగతిని గురించి ఆరా తీశారు. సంబంధిత కేసుల్లో ఫిర్యాదు అందిన వెంటనే వేగవంతంగా దర్యాప్తు చేపట్టాలని పేర్కొన్నారు. తగిన సాక్ష్యాధారాలతో ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని తెలిపారు. నేరం యొక్క తీవ్రతను బట్టి 60 నుండి 90 రోజులలోపు పూర్తి దర్యాప్తు చేసి సంబంధిత కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. ఈ కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబడబోమని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న శక్తి బృందాలు మహిళలకు సంబంధించిన చట్టాల గురించి, శక్తి యాప్ పని విధానం గురించి జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అపార్ట్‌మెంట్లు, కర్మాగారాలు, మహిళలు ఎక్కువగా పనిచేసే ఫ్యాక్టరీలను సందర్శించి శక్తి యాప్ ఉపయోగాలు, పని తీరు, మహిళ చట్టాలను గురించి ప్రజలను అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా పరిధిలోని పాఠశాలలు, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు 'గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్', బాల్యవివాహాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. శక్తి బృందాలతో పాటు సంబంధిత పరిధిలోని పోలీస్ అధికారులు కూడా ఈ అవగాహన కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తెలిపారు.కేసులను ఛేదించడంలో, నేరాలను నిరోధించడంలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలకు కూడా సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేసి, వారు స్వయంగా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లు, వ్యాపార సముదాయాలు, బ్యాంకులు, ఏటీఎం ల లోపల, వెలుపల సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలను కట్టడి చేసేందుకు తగిన ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాలలో పోలీస్ శాఖ పరంగా తీసుకోవలసిన చర్యలను తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువ శాతం మానవ తప్పిదాల వలెనే జరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలను నడిపేవారి పై, మితిమీరిన వేగంతో వాహనాలను నడిపే వారిపై, సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రధానంగా చర్యలు తీసుకోవాలన్నారు. చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలలో మృత్యువాత పడుతున్న వారిలో ఎక్కువ శాతం మంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు ఉంటున్నారన్నారు. దీనికి ప్రధానకారణం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించకపోవడమేనన్నాడు. హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని



తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో విచారించి నిర్ణీత గడువులో పరిష్కరించాలన్నారు. అర్జీ దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించడానికి కృషి చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ పరిధిలో పరిష్కరించడానికి సాధ్యంకానీ అర్జీలకు సంబంధించి ఎవరిని సంప్రదించాలో వారికి స్పష్టంగా తెలపాలని సూచించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యల నివేదికను సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.రేషన్ అక్రమ రవాణా, కోడిపందాలు, పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఇతర అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపి అరికట్టాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్, గ్రామాలను సందర్శించడం, పల్లెనిద్ర కార్యక్రమాలను పోలీసులు సమర్థవంతంగా నిర్వహించినప్పుడే గ్రామ స్థాయి సమాచారాన్ని సకాలంలో సేకరించవచ్చుని పేర్కొన్నారు. అటువంటి సమాచారం ఆధారంగా చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చునన్నారు.మిస్సింగ్ కేసులను చాల సీరియస్ గా తీసుకొని, పిర్యాదు వచ్చిన వెంటనే కేస్ నమోదు చేసుకొని వేగంగా దర్యాప్తు చేయాలన్నారు. మిస్సింగ్ కేసుల దర్యాప్తులో జాప్యం జరిగితే వాటిని ఛేదించడం కష్టతరం అవుతుందని, సాక్షాధారాలు కనుమరుగవుతాయన్నారు. (లేదా) ఏదైనా తీవ్రనేరంగా పరిణమించే అవకాశం ఉంటుందన్నారు. అందువలన మిస్సింగ్ కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీలు జి.రామాంజనేయులు, ఎండి.మోయిన్, ఎ.శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, డిసిఆర్బి డిఎస్పి పి.బాల మురళీకృష్ణ, జిల్లాలోని సిఐలు, ఎస్సై లు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ ఒక విషవృక్షం – రాష్ట్రానికి ప్రమాదం.... నక్కా ఆనంద్ బాబు

రాయల్ జర్నలిజం (మంగళగిరి) నవంబర్ 13 : గత ఐదేళ్ల పాటు అత్యంత అవినీతిపరుడు, అరాచకవాది, నేర చరిత్ర కలిగిన మాఫియా లీడర్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అన్ని విధాల సర్వనాశనం చేశాడని పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. ఈ మేరకు గురువారం ఆయన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్ల పాటు జగన్మోహన్ రెడ్డిని నమ్మి పని చేసిన వాళ్లు నేడు భయపడిపోతున్నారు. జగన్ రెడ్డి తన రాజకీయ అధికార దోపిడి దాహానికి ఎవరినైనా బలిస్తాడు. అందులో తన తమ బేదాలు ఏమి లేవు. రక్త సంబంధం లేదు స్నేహితులు లేదు బంధువులు లేదు. వైఎస్ఆర్ అధికారంలో ఉన్నప్పుడే లక్షల కోట్లు దోచేశాడు. 16 నెలలు జైల్లో ఉన్నాడు. చట్టాన్ని ఉల్లంఘించటం, అధికారులు కూడా ఉల్లంఘించేలా చేయడం, మానసిక ఆనందం పొందటం జగన్ నైజం. జగన్ చేష్టలకు అరడజన్ పైన ఐఏఎస్ అధికారులు జైల్లకు పోయారు. ఇది యదార్థం ఎంతో మంది పారిశ్రామిక వేత్తలు జైల్లకు వెళ్ళారు. నేరమనసత్వం ఉన్నవాడు చుట్టూ ఉన్న వాళ్ళతో కూడా నేరాలే చేయిస్తాడు. వాళ్లకి అలవాటు లేకపోయినా అలవాటు చేసి ఆ నేరాల్లో భాగస్వాములు చేసి బలి చేస్తాడు జగన్మోహన్ రెడ్డి. గత ఐదేళ్లు జగన్మోహన్ రెడ్డి డైరెక్షన్ లోనే అక్రమ కేసులు అరాచకాలు జరిగాయి. సాక్షాత్తు ఆరోజు ఉన్నటువంటి అధికారులందరూ కూడా అదే చెప్తున్నారు. ఇప్పుడు కీలక పాత్ర పోషించిన అధికారులందరూ కూడా ఒక్కొక్కరు బయటికి వచ్చి కన్ఫెషనల్ స్టేట్మెంట్స్ ఇస్తున్నారు. కొండల బద్దలు కొట్టినట్టు చెబుతున్నారు. మొత్తం జగన్ చెబితేనే చేశామని అంటున్నారు. దక్షిణ కొరియాలో కిమ్ ఉన్నాడు అతను ఉగ్రవాదానికి మించిన అరాచకం ఈ జగన్ చేశాడు. గత ఐదేళ్ల పాటు జగన్ చెప్పిందే చట్టం. ఆయన ఏది చెప్తే ఆయన మాటే వేదం వేదవాక్కులాగా పాటించారు. చంద్రబాబుని అక్రమంగా నంద్యాల నడిరోడ్డు మీద తెల్లవారుజామును అరెస్ట్ చేసి తీసుకొచ్చి జైలుకి పంపించి సునకానందం పొందాడు. ఆ ఎజెండాను మోసిన వారందరూ కూడా ఈరోజు పశ్చాత్తాప పడుతున్నారు. ఎందుకు చేశారో వాళ్ళకి తెలుసు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని జగని ఇచ్చే స్క్రిప్ట్ ఇదంతా కూడా ఏం చేయమంటే అది చేయటం ఇదందరికీ తెలుసు నిన్న మొన్న చూసాం.



నిన్న టిటీడి మాజీ ఈఓ ధర్మారెడ్డి హై కమాండ్ నిర్ణయాల మేరకే టెండర్లు అన్నీ కూడా పిలిచి టెండర్లో సవరణలు చేశామని, అవన్నీ కూడా హై కమాండ్ ఆదేశాలు అని చెప్తున్నాడు. అలాగే మాజీ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ ఆయన కూడా నాడు హై కమాండ్ ఆదేశాల ప్రకారమే అడిషనల్ డిజీ ఏబి వెంకటేశ్వరావు, ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణ కిషోర్‌ల మీద యాక్షన్ తీసుకునే ఫైల్ మీద సంతకాలు పెట్టానని తెలిపాడు. పొరపాటు అయింది నన్ను క్షమించమని చెప్పి వీడియో విడుదల చేశాడు. ఆరోజు సీఎం పేషీలో పని చేసినటువంటి పీఏలు గాని ఓఎస్డీలు గాని లిక్కర్ కేసుల్లో ఇరుక్కున్నప్పుడు వాళ్ళు అదే చెప్పారు. హై కమాండ్ ఆదేశాలు మాదేమి లేదని చెప్పారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లను నీచాతి నీచంగా విమర్శించి ఈరోజు చట్టానికి దొరికిన ప్రతి ఒక్కరు కూడా చెప్పే మాటలు పైను ఆదేశాలు వచ్చాయి చేశామని అంటున్నారు. వర్రా రవీంద్ర రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి రవిచంద్ర రెడ్డి, రాజధాని ప్రాంతాన్ని రాజధాని రైతుల్ని ప్రాస్టిట్యూట్స్ ఆఫ్ క్యాపిటల్ అని చెప్పి సాక్షి మీడియాలో డిబేట్ లో మాట్లాడినటువంటి సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజు కూడా వైసీపీ వాళ్లు రాసిచ్చిన స్క్రిప్ట్ ప్రకారమే నేను మాట్లాడాను అని చెప్పాడు. ఇంతకంటే నీచం ఏమనా ఉంటదా.

**జగన్ రాజకీయాలకు కాదేది అతీతం....**

నిన్న కర్నూల్ బస్సు ప్రమాదం జరిగి ప్రజలు చనిపోతే దాని మీద వారి ఇష్టం వచ్చినట్టు కూడా ట్రోల్స్ చేసి సోషల్ మీడియాలో అవాకులు చవాకులు పేలారు. యాంకర్ శ్యామలాకుపోలీసులు నోటీస్ ఇచ్చి పిలిపిస్తే హై కమాండ్ స్క్రిప్ట్ అని చెప్పింది. సిగ్గు ఉండొద్దు వీళ్ళ హై కమాండ్ కి హై కమాండ్ అంటే ఎవడు జగన్మోహన్ రెడ్డి. ప్రజలకు జగన్మోహన్ రెడ్డి ఏం చెప్పబోతున్నాడు. 11 సీట్లు పరిమితం చేశారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ఘోరంగా ఓడించారు. రాష్ట్రంలో మళ్లీ అరాచకాలు, అల్లర్లు సృష్టించేందుకు జగన్ కుట్రలు చేస్తున్నాడు. ప్రజలు, రాష్ట్రానికి ఇటువంటి నేర మనస్తత్వం నేర స్వభావం కలిగినటువంటి మాఫియా శక్తులతో చాలా ప్రమాదం. ప్రశాంతమైన వాతావరణంలో నేడు ప్రజలు ఇచ్చిన అధికారంతో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నేతృత్వంలో ముందుకు వెళ్తోంది. జగన్మోహన్ రెడ్డి చర్యలు ఈ రాష్ట్రంలో ఆ పార్టీ పాల్పడుతున్నటువంటి చర్యలు తీవ్రవాదం ఉగ్రవాదం కంటే కూడా ప్రమాదకరంగా ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు ఏ విధంగా కుట్రలు కుతంత్రాలు చేయాలనే దానిపై జగన్ ఆలోచిస్తున్నారు. 14, 15న విశాఖలో జరిగే సీఐఐ సమ్మిట్ లో రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాబోతున్నాయి. వీటిని అడ్డుకునేందుకు జగన్ కుయుక్తులు పన్నుతున్నాడు. పీపీపీ విధానం అంటే ఏంటో జగన్ కు తెలియదు. ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాడు. యువగళంలో మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకి పూర్తి స్థాయిలో ఈ ప్రభుత్వం పని చేస్తుంది. ఇటువంటి వాతావరణం చెడగొట్టాలని చెప్పి ఈ మాఫియా శక్తులు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో పని చేస్తున్నాయి. ఇలాంటి కుట్రలకు పాల్పడి చాలామంది జైళ్లకి వెళ్లారు. మిగిలిన వాళ్ల లిస్ట్ కూడా రెడీగా ఉంది. అందరూ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. జగన్ చేష్టలకు నిరుద్యోగ యువత బలి అయపోయే ప్రమాదం ఉంది. ఈ రాష్ట్రాన్ని ఐదేళ్ల అధికారంలో ఉండి యువత భవిష్యత్ ను జగన్ నాశనం చేశాడు. మత్తుకు బానిసలను చేశాడు. నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు, నారా లోకేష్ నేతృత్వంలో యువతరాన్ని మేలుకొలిపి వారి భవిష్యత్తుకి బంగారు బాటలు వేయడానికి కృషి చేస్తున్నారు. వైసీపీ సైకో ముఠా తప్పుడు ప్రచారాలతో పేట్రేగిపోయే ప్రమాదం ఉంది. ఆదిలోనే అడ్డుకోవాల్సిన బాధ్యత మా మీద ఉంది. కూటమి ప్రభుత్వానికి ప్రజలు కూడా సహకరించి అప్రమత్తంగా వ్యవహరించాలి. ఈ జగన్మోహన్ రెడ్డి అనే విషవృక్షాన్ని మళ్లీ బతకనీయకుండా చేయాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రజలమీద ఉంది.

# పిడికిటి లక్ష్మయ్యకు ఘన వీడ్కోలు ఏలూరుకు పదోన్నతితో బదిలీ



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 13: బాపట్ల పురపాలక సంఘంలో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పిడికిటి లక్ష్మయ్య సెక్రటరీ హోదాలో ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌కి పదోన్నతితో బదిలీ కావడంతో, ఆయనకు ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ, పిడికిటి లక్ష్మయ్య బాపట్ల పురపాలక సంఘంలో పనిచేసిన కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేశారన్నారు. ప్రజా సేవకు ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమైందని, క్రమశిక్షణ, కర్తవ్యపరత, నిజాయితీ ఆయన వ్యక్తిత్వానికి ప్రతీక అని అన్నారు. పురపాలక సంఘ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయంగా నిలుస్తుందన్నారు. కొత్త పదవిలో కూడా మరింత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని కమీషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పిడికిటి లక్ష్మయ్యకు పూలమాలలు వేసి సన్మానించారు. ఆయన భవిష్యత్ బాధ్యతల్లో విజయాలు సాధించాలని, ఆరోగ్యం, ఆనందం నిండిన జీవితం గడపాలని వారు ఆకాంక్షించారు. మున్సిపల్ కమిషనర్ జి. రఘునాధ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడిన వారికి తెదేపాలో సముచిత స్థానం

- తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం
- పని చేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు
- స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా కృషి చేయాలి
- వైసిపి దుష్ప్రచారం తిప్పికొట్టాలని పిలుపు
- కోట్లాది రూపాయలతో అభివృద్ధి
- కార్యకర్తలకు నామినేటెడ్ తో అరుదైన గౌరవం
- మండల, క్లస్టర్,యూనిట్, గ్రామ,బూత్ కమిటీల ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే ఏలూరి






రాయల్ జర్నలిజం (పర్చూరు) నవంబర్ 13 : నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ పార్టీలో సముచితమైన స్థానం, గౌరవం లభిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలో నూతన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే ఏలూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయిలో రూపొందించిన వ్యవస్థ కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా చేరాయన్నారు. పార్టీ కోసం నిరంతరం ప్రతి కార్యకర్త కృషి చేశారన్నారు. ఈ రోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న వారికి. ఇది కేవలం పదవి కాదు వారికి ఇచ్చిన గౌరవం అన్నారు.

**ప్రతి ఒక్కరికి గుర్తింపు...**

పార్టీకి కష్టపడిన వారందరికీ గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. పార్టీలో అందరూ సమానమే. ప్రతి ఒక్కరి త్యాగానికి భవిష్యత్తులో తప్పకుండా గౌరవం లభిస్తుందన్నారు. మనందరి లక్ష్యం ఒకటే రాష్ట్రాభివృద్ధి, తెలుగుదేశం బలోపేతం" అన్నారు.

**వైసిపి దుష్ప్రచారానికి తిప్పికొట్టాలి**

"వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్నీ ప్రతి కార్యకర్త తిప్పి కొట్టాలన్నారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి. ప్రజలకు నిజమైన అభివృద్ధి, ప్రగతిని అందించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నదని గుర్తు చేయండి" అని సూచించారు.

**స్థానిక ఎన్నికల్లో విజయం లక్ష్యం**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే ప్రధాన ధ్యేయంగా పని చేయాలి ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో, ప్రతి బూత్‌లో మన అభ్యర్థులు విజయం సాధించేలా అందరూ కలసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ స్థానిక ఎన్నికల ఫలితమే పార్టీ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది," అని అన్నారు.

**కార్యకర్తలకు స్పష్టమైన సందేశం**

ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగింపు సందర్భంగా, నూతనంగా ఎన్నికైన మండల, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి నిబద్ధతతో పనిచేస్తామని ప్రమాణం చేశారు.కార్యకర్తల సహకారం, సమన్వయం ద్వారా తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే ఏలూరి విశ్వాసం వ్యక్తం చేశారు.

**అరుదైన గౌరవం...**

పార్టీ కష్ట కాలంలో అహర్నిశలు కృషిచేసిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ, పిఎసిఎస్, సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ, దేవాలయాల కమిటీలు, రాష్ట్ర కార్పొరేషన్ పదవులలో నియమించినట్లు చెప్పారు.

**కోట్లాది రూపాయల అభివృద్ధి...**

నియోజకవర్గంలో రూ.80 కోట్లతో సిసి రోడ్లు రూ.8 కోట్లతో గోకులాలు, రూ 60 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లు, 16 కోట్లతో పిఐయూ రోడ్లు, 1170 మందికి 10 కోట్ల తో సీఎం సహాయనిధి, రూ.3 కోట్లతో కే డబ్ల్యూ డి అభివృద్ధి, కోటిన్నరతో ఎన్ ఎస్పీ కాలువలు,రూ.3.50 కోట్లతో డ్రైనేజీలు అభివృద్ధి ఇలా కోట్లాది రూపాయలతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు.

**ఘనంగా వేడుక....**

బూతు క్లస్టర్ యూనిట్ గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ వేడుక కన్నుల పండుగ జరిగింది. వేలాది మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణం తలపించింది.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. అలాగే రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు తిరుమల శెట్టి శ్రీహరి, షేక్ శంషుద్దీన్, కోడూరి శేష బ్రహ్మచారి, కారుమంచి కృష్ణ , హుస్సేన్ లను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నాయుడు హనుమంతరావు, నల్లపునేని రంగయ్య చౌదరి, షేక్ సంసుద్దీన్ , తిరుమల శెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలలో శాసనసభ్యులు అధికారులతో సమావేశాలు నిర్వ హించుకోవచ్చు.... కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) నవంబర్ 13 : జిల్లాలోని నియోజక వర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ0 ఆవరణ లో నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసన సభ్యులువేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ కేంద్రాలలో శాసన సభ్యులకు కార్యాల యాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలలో శాసనసభ్యులు అధికారులతో సమావేశాలు నిర్వ హించుకోవచ్చునని ఆయన అన్నారు. అలాగే ప్రజా సమస్యలపై ప్రజలను కలుసుకొని మాట్లాడు కోవడానికి వారి సమస్యలు పరిష్కరించడానికి మంచి వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం మంచి వాతావరణంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం మోడల్ కార్యాలయంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించు కోవడానికి నియోజక వర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. నియోజక వర్గ కేంద్రాలలో శాసనసభ్యులు ప్రజలకు అందుబాటు లో ఉండాలని ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నారని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గం యూనిట్ కార్యాలయంలో ప్రతి మంగళ, బుధ, శుక్రవారం రోజుల్లో తాను ప్రజలకు అందుబాటు లో ఉంటానని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలు సమస్యలపై ఎప్పుడై నా తనను కలుసు కోవచ్చునని ఆయన తెలియజేశారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం, ఆక్వారంగం, విద్యా రంగం



అభివృద్ధి చెందుతుందని రాబోయే రోజుల్లో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. సందర్భంగా బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసనస భ్యులు నరేంద్ర వర్మ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, సి.పి.ఓ ఎస్.రాజు, జిల్లా పంచాయితి అధికారి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసిల్దార్ సలీమా, తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ.ఏ.ఎస్




బాపట్ల,నవంబర్ 13 : సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని మనందరం జిల్లా దేశం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఐక్యాతా ర్యాలీ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని మనందరం జిల్లా, దేశం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ముక్కల ముక్కలుగా ఉన్న మన దేశాన్ని ఒకటిగా చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మనందరికీ తెలుసునని, దేశాన్ని వివిధ విధాలుగా పరిపాలన లో ఉన్నటువంటి అన్నింటినీ తీసుకొని భారతదేశాన్ని చేయడం జరిగిందని తెలిపారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ "భారతదేశపు ఉక్కు మనిషి"గా ప్రసిద్ధి చెందారు. ఆయన భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన వ్యక్తి మరియు భారత జాతీయ కాంగ్రెస్ యొక్క సీనియర్ నాయకుడు. ఆయన 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం యొక్క మొదటి హోం మంత్రిగా మరియు ఉప ప్రధానమంత్రిగా పనిచేయడం జరిగిందని తెలిపారు.భారతదేశం ఇప్పటికే ప్రగతి పథంలో ఉన్నదని ఆ ప్రగతిని మనందరం ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేయాలన్నారు.అనంతరం అందరి చేత నాదేశం యొక్క ఐక్యాతా,సమగ్రత మరియు భద్రత ను కాపాడడానికి నాకు నేనుగా అంకితమువుతానని జాతీయ ఐక్యాతా ప్రతిజ్ఞ ను చేయించారు.ఈ ర్యాలీ లో మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, ఉప సంచాలకులు కిరణ్మయి,డి ఈ ఓ.పురుషోత్తం,డి ఎస్ డి ఓ.శ్రీనివాస్ రావు,



మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,డి ఎస్ పిలు జిల్లా అధికారులు, బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు,వివిధ పాఠశాలలు, కళాశాలల, ఇంజనీరింగ్ విద్యార్థులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలోని తరగతి గదుల నిర్వహణ, పిల్లల ప్రవర్తన సరిగా లేదు... కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) నవంబర్ 13 : పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నిర్వహణ, పిల్లల క్రమశిక్షణ పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. గురువారం, పురపాలక సంఘం ఉన్నత పాఠశాల ఆవరణలో భవిత మరియు ఆటిజం కేంద్రాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఆవరణలోని కొత్త మరియు పాత భవనములలోని తరగతి గదులను ఆయన పరిశీలించారు. నూతన భవనం లోని తరగతి గదుల వివరాలను, పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య మరియు విభాగాల వివరాల పై పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆయన ఆరా తీశారు. పాఠశాల ఆవరణ మొత్తము ఆయన కలియతిరిగారు. పురపాలక సంఘ ఉన్నత పాఠశాల పాత భవనంలో నిర్వహిస్తున్న తరగతుల విభాగాలను పూర్తిస్థాయిలో కొత్త భవనంలోనికి ఒక వారంలో మార్చుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. పాత భవనమును ఖాళీ చేసిన అనంతరం బాగున్నటువంటి తరగతి గదులలో మూడింటిని భవిత కేంద్రం కొరకు మరో మూడింటిని ఆటిజం కేంద్రం నిర్వహణ కొరకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆటిజం కేంద్ర నిర్మాణం కొరకు ప్రభుత్వం మంజూరు చేసే నిధులను పాఠశాలలో ఆటిజం కొరకు కేటాయించిన గదుల నవీకరణ మరియు అటిజం పిల్లలకు కావలసిన పరికరముల కొనుగోలుకు వెచ్చించాలని ఆయన అధికారులకు సూచించారు. పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలోని ప్రతి తరగతి గదిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. తరగతి గదుల నిర్వహణ, పిల్లల యొక్క ప్రవర్తన సరిగా లేదని వాటిపై దృష్టి సాధించి పిల్లల్లో క్రమశిక్షణ మెరుగుపరిచి వారి భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆంజనేయ అగ్రహారం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను, విద్యార్థుల సంఖ్య మరియు అధ్యాపకుల సంఖ్య పై ఆయన కళాశాల ప్రిన్సిపల్ ను ఆరా తీశారు. కళాశాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కళాశాల ఆవరణలో గల డిప్యూటీ డిఇఓ కార్యాలయమును బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలోనికి మార్చుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాపట్ల మున్సిపల్ కమీషనర్ కు తెలిపారు. ఆ గదిని కళాశాల నిర్వహణకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. బాపట్ల వెస్ట్ లోని కొత్త కంకటపాలెం సమీపంలో గల సర్వే నెంబర్ 1341/3ఎ లోని రెండు ఎకరాల ఖాళీ స్థలమును జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఆ సర్వే నంబర్ లో అసైన్ చేసిన ఒక ఎకరం స్థలంలో లబ్ధిదారులకు పిఓటి అందజేయాలని జిల్లా కలెక్టర్ మండల సర్వేయర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి పురుషోత్తం, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి,బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగజ్యోతి, ఐ ఈ డి కోఆర్డినేటర్ జోత్స్న, ఎంఈఓ లు మరియు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాలకు శుభవార్త.. ఏడాదికి రూ.20 లక్షల ఆదాయం.. 90 శాతం లోన్ కూడా



హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాలకు భారీ శుభవార్త చెప్పింది. ప్రభుత్వ సూచనలు పాటిస్తే మహిళా సంఘాలు ప్రతి సంవత్సరం రూ.20 లక్షల వరకు ఆదాయం సంపాదించుకునేందుకు అవకాశం లభించనుంది. పైగా ఈ కార్యక్రమానికి కేంద్రం మద్దతు కూడా ఉంది. ఇక ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం మహిళా సంఘాలకు ఏకంగా రూ.90 శాతం లోన్ కూడా ఇస్తోంది. ఇంతకు అది ఏ కార్యక్రమం అంటే.. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు. ఇందుకోసం ముందుగా ఖమ్మం జిల్లాలో నాలుగు గ్రామాలను ఎంపిక చేశారు. ఆ వివరాలు.. తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో ఏదైనా పథకం ప్రారంభిస్తే.. మహిళల భాగస్వామ్యం అధికంగా ఉండేలా చూస్తుంది. అలానే మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించేందుకు గాను.. ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతివ్వడమే కాక రుణం, సబ్సీడీ వంటివి కూడా అమలు చేస్తోంది. ఈక్రమంలోనే తాజాగా తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు శుభవార్త చెప్పింది. వారు సంవత్సరానికి సుమారు 10 లక్షల రూపాయల నుంచి రూ.20 లక్షల వరకు సంపాదించుకునే అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం వారికి 90 శాతం రుణ సౌకర్యం కూడా కల్పిస్తోంది. ఇంతకు ఆ కార్యక్రమం ఏంటంటే.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాలకు శుభవార్త చెప్పింది. వారిని లక్షాధికారులు చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా మహిళలకు ఆర్థిక వృద్ధి మాత్రమే కాక పర్యావరణానికి కూడా మేలు జరుగుంది. ఇంతకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏంటంటే.. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించడం. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 4 గ్రామలను ఎంపిక చేసింది. మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో కూడిన ప్లాంట్లను ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం మహిళా గ్రామ సమాఖ్యలను ఎంపిక చేసింది. దీనికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోంది. ఈక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్లాంట్ల ఏర్పాటు కోసం.. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం మండలంలోని రాజుపాలెం గ్రామం, కల్లూరు మండలానికి చెందిన చిన్నకోరుకొండి గ్రామం, మణుగూరు మండలంలోని ఉడతనేనిగుంపు గ్రామం అలానే సుజాతనగర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామాలను ఎంపిక చేసింది.ఇలా ఎంపిక చేసిన ఒక్కో గ్రామంలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో.. సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసి.. విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. స్థలం ఎక్కడ ఎంపిక చేయాలనేది ప్రభుత్వమే చూసుకుంటుంది. ప్లాంటు ఏర్పాటుకు కావాల్సిన సామాగ్రిని కాంట్రాక్టర్ అందిస్తారు. ప్లాంటు నిర్వహణ బాధ్యత మొత్తం ఎంపిక చేసిన మహిళా సంఘాల మీదనే ఉంటుంది. ప్లాంట్ల ఏర్పాటు కోసం.. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో ఎంపిక చేసిన రెండు గ్రామాల్లో భూమి సాయిల్ పరీక్ష పూర్తి చేశారు. వీలైనంత త్వరగా ప్లాంటు నిర్మాణం ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు.ఎంపికైన సమాఖ్యలో ఎంత మంది మహిళలైనా ఉండవచ్చు. ఒక్క ప్లాంటు నిర్వహణ కోసం రూ.2.97 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈమొత్తంలో 90 శాతం రుణం ఇస్తారు. మిగిలిన 10 శాతం సొమ్మును.. మహిళా సమాఖ్య పొదుపు సొమ్ము నుంచి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుణం చెల్లించడానికి పది సంవత్సరాల గడువు ఇస్తారు.ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి చేసిన విద్యుత్తును.. ఉత్తర డిస్కం ఎన్‌పీడీసీఎల్‌కి విక్రయించాలి. ఒక్కో యూనిట్‌కు రూ.3.13 చొప్పున చెల్లిస్తారు. లోన్ చెల్లించే సమయంలో సంవత్సరానికి ప్లాంటు మీద రూ.10 నుంచి రూ.20 లక్షల ఆదాయం రావచ్చని అధికారులు చెబుతున్నారు. లోన్ తీరాక రూ.50 లక్షలు ఆదాయం రావొచ్చని అంచనా వేస్తున్నారు.

# తెలంగాణలో మరో కొత్త పథకం.. వారందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్యం

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోన్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని అన్ని వర్గాల వారి కోసం ఇప్పటికే పలు రకాల పథకాలు అమలు చేస్తోన్న ప్రభుత్వం.. ఇప్పుడు మరో కొత్త పథకాన్ని ప్రారంభించేందుకు రెడీ అవుతోంది. దీని ద్వారా రాష్ట్రంలోని 5 ఏళ్ల లోపు చిన్నారులకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రెడీ చేస్తోంది. బాల భరోసా పేరుతో ఈ పథకాన్ని అమలు చేయనుంది. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. తెలంగాణలో






అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా పెద్ద పీట వేస్తోంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఇలా ప్రతి ఒక్కరి కోసం ఏదో ఒక సంక్షేమ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ క్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ మరో కొత్త పథకాన్ని ప్రారంభించేందుకు రెడీ అవుతోంది. రాష్ట్రంలో ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. బాల భరోసా పేరుతో సరికొత్త పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధం అయ్యింది. ఆ వివరాలు..తెలంగాణలో ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లల ఆరోగ్య భవిష్యత్తు కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారి కోసం బాల భరోసా పథకాన్ని అమలు చేయబోతుంది. ఇంతకు ఇది దేని కంటే చిన్నారులకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడం కోసం ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు బాల భరోసా పథకం ద్వారా మెరుగైన వైద్యం ఉచితంగా అందించనున్నారు. దీని కోసం ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సిబ్బంది సర్వే నిర్వహించి.. పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సుమారు 8 లక్షల మంది చిన్నారులను గుర్తించింది. వీరిలో కొందరు రక్తహీనతతో బాధపడుతుండగా.. మరి కొందరు వినికిడి, చూపు లేకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. కొందరు చిన్నారులు వయసుకు తగిన ఎదుగల లేక పోషకాహారలోపంతో బాధపడుతున్నారు. ఈ చిన్నారులందరికీ ప్రభుత్వం ఉచిత వైద్యం అందించేందుకు బాల భరోసా పథకాన్ని ప్రారంభించబోతుంది. దీని ద్వారా వైకల్యంతో బాధపడే చిన్నారులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం.. వినికిడి లోపం ఉన్న వారికి మెషీన్లు అమర్చడంతో పాటు ఇతర వైద్య సేవలు కూడా అందిస్తారు.మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా బాల భరోసా పథకాన్ని అమలు చేయబోతున్నాయి. అలానే దీన్ని ఆరోగ్యశ్రీకి అనుసంధానం చేయనున్నారు. అందువల్ల బాల భరోసా వర్తించని అనారోగ్య సమస్యలు, వ్యాధులుంటే.. వాటి చికిత్స కోసం సీఎం సహాయ నిధి నుంచి డబ్బులు చెల్లించేలా ప్రణాళికలు రెడి చేస్తున్నారు. అలానే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రస్తుతం అమలు అవుతోన్న రాష్ట్రీయ బాల స్వస్థ్య (ఆర్‌బీఎస్‌కే) పథకాన్ని కూడా బాల భరోసాతో అనుసంధానం చేయబోతున్నారు.ఇక ఈ బాల భరోసా పథకాన్ని సక్రమంగా అమలు చేయడానికి గాను తెలంగాణ సర్కార్.. కొత్త సాఫ్ట్‌వేర్‌ని అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా ప్రతి చిన్నారి వైద్య చరిత్రను ట్రాక్ చేస్తారు. అందుకు తగ్గట్టుగా చికిత్స అందించడమే కాక దాని పురోగతిని పర్యవేక్షిస్తారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించబోతున్న ఈ బాల భరోసా పథకం విజయవంతమైతే.. రాష్ట్రంలోని లక్షల మంది చిన్నారులకు చిన్న వయసులోనే మెరుగైన వైద్య సేవలు అంది... ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది పడుతుంది అంటున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు.

# గిగ్ వర్కర్లకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్.. 4 లక్షల మందికి లబ్ధి, త్వరలోనే..!

హైదరాబాద్: తెలంగాణలో 4 లక్షల మంది గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్ల కోసం ఉద్యోగ, సామాజిక భద్రత, బీమా, కనీస వేతనాలకు సంబంధించిన ముసాయిదా బిల్లు చివరి దశకు చేరుకుంది. ఈ బిల్లు గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు, ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు, అగ్రిగేటర్ల నుంచి 2 శాతం వాటా వసూలు వంటి అంశాలను కలిగి ఉండనుంది. వారం రోజుల నోటీసు లేకుండా తొలగించడాన్ని నిషేధిస్తూ, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక అధికారిని నియమించనుంది. తెలంగాణలోని సుమారు 4 లక్షల మంది డెలివరీ ఏజెంట్లు, క్యాబ్ డ్రైవర్లు వంటి గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లకు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, బీమా, కనీస వేతనాలకు సంబంధించిన విధాన రూపకల్పన చివరిదశకు చేరుకుంది. కార్మికశాఖ ఈ కీలక ముసాయిదా బిల్లును సిద్ధం చేసింది. త్వరలో జరగబోయే మంత్రిమండలి సమావేశంలో దీనిని ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. మంత్రిమండలి చర్చ అనంతరం.. అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టరూపం ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం గిగ్ వర్కర్ల కోసం ఒక ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడం. ఈ బోర్డు ద్వారా ప్రభుత్వం సంక్షేమ, సామాజిక భద్రత కార్యక్రమాలను అమలు చేస్తుంది. సంక్షేమ బోర్డుకు కార్మికశాఖ మంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. కార్మిక, ఐటీ, ఆర్థిక, వాణిజ్యపన్నులు, రవాణాశాఖల అధిపతులు, కార్మికశాఖ కమిషనర్ సభ్యులుగా ఉంటారు. వర్కర్ల తరపున నలుగురు, అగ్రిగేటర్ల నుంచి నలుగురు, గిగ్ వర్కర్ల సంఘాల నుంచి ఇద్దరు సభ్యులుగా ఉంటారు. ఈ బోర్డు రాష్ట్రంలో సేవలు అందిస్తున్న ప్రతి గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్‌కు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య ను జారీ చేస్తుంది. కార్మికుల బీమా, రక్షణ, ఇతర హక్కుల కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయనుంది.తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్ల సంక్షేమ నిధికి అగ్రిగేటర్లు/ప్లాట్‌ఫామ్స్ యాజమాన్యాలు ప్రతి లావాదేవీకి వర్కర్‌కు చెల్లించే మొత్తంలో 2 శాతం



చొప్పున జమ చేయాలి. ఈ మొత్తాన్ని మూడు నెలలకోసారి చెల్లించాలి. ప్రభుత్వం కేటాయించిన గ్రాంట్లు, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు, వర్కర్లు సామాజిక భద్రత పథకాల కోసం ఇచ్చిన నిధులు ఈ సంక్షేమ నిధిలో ఉంటాయి. ముసాయిదా బిల్లుపై అగ్రిగేటర్లతో కార్మికశాఖ విస్తృతంగా చర్చలు జరిపింది. మొదట ప్రతిపాదించిన జైలు శిక్షపై అభ్యంతరాలు రావడంతో, అగ్రిగేటర్ల సూచనల మేరకు జైలు శిక్షను తొలగించి జరిమానాలను భారీగా పెంచే ప్రతిపాదనలు చేర్చారు. సకాలంలో 2 శాతం వాటాను చెల్లించని యాజమాన్యాలకు భారీ జరిమానాలు విధించే అవకాశం ఉంది.వారం రోజుల నోటీసు లేకుండా వర్కర్లను తొలగించడానికి యాజమాన్యాలకు వీల్లేదు. వినియోగదారులను భౌతిక లేదా మానసిక వేధింపులకు గురిచేసినట్లు గుర్తిస్తే తక్షణమే తొలగించవచ్చు. వర్కర్ల ఉద్యోగ, సామాజిక భద్రత చెల్లింపులపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వ ప్రత్యేక అధికారి ఉంటారు. వెబ్‌పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారి 30 రోజుల్లోగా విచారణ జరిపి ఆదేశాలు ఇస్తారు. ఆ ఆదేశాలపై 90 రోజుల్లోగా అప్పిలేట్ అధికారికి అప్పీలు చేసుకోవచ్చు. ఈ చట్టం అమలులోకి వస్తే దేశంలో గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ఇలాంటి చట్టం చేసిన కొన్ని రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా నిలుస్తుంది, ఇది ఉద్యోగ భద్రత, సామాజిక న్యాయం వైపు ఒక కీలక అడుగుగా మారనుంది.

# ఆ ఊరిలో కొత్త రైల్వే స్టేషన్.. అమరావతికి దూసుకెళ్లొచ్చు

అమరావతి : అమరావతికి కొత్త రైల్వే లైన్ రాబోతోంది. ఎర్రుపాలెం-నంబూరు మధ్య ఈ లైన్ ఏర్పాటుకు అధికారులు భూసేకరణ వేగవంతం చేశారు. కేంద్రం అనుమతితో ఈ ప్రాజెక్ట్ చేపడుతున్నారు. అయితే, పొలాలకు దారులు మూసుకుపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆర్డీవో రైతులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. పరిటాల వద్ద కొత్త రైల్వే స్టేషన్ కూడా రానుంది. ఈ మేరకు భూసేకరణ ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కొత్త రైల్వే లైన్ వస్తోంది. ఈ మేరకు అమరావతిని కనెక్ట్ చేస్తూ ఎర్రుపాలెం-నంబూరు మధ్య కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు అధికారులు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేశారు. కేంద్రం అనుమతితో ఈ ప్రాజెక్ట్ చేపడుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా గుంటూరు జిల్లా నంబూరు వరకు ఈ కొత్త రైల్వే లైన్ నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం అవసరమైన భూములను సేకరించడానికి అధికారులు చురుగ్గా పనిచేస్తున్నారు. ఇప్పటికే భూసేకరణకు సంబంధించిన 20ఏ నోటిఫికేషన్ జారీ చేశారు. తదుపరి దశగా, రైతుల పేర్లతో 20ఈ నోటిఫికేషన్ కూడా త్వరలోనే జారీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ కొత్త రైల్వే లైన్‌తో నవ్యాంధ్ర రాజధాని అమరావతికి మెరుగైన రైల్వే కనెక్టివిటీ ఏర్పడుతుంది. దీని ద్వారా రాజధాని ప్రాంతానికి ప్రయాణికుల రాకపోకలు



సులభతరం అవుతాయి. అంతేకాకుండా, సరుకు రవాణా కూడా మెరుగుపడుతుంది.ఎర్రుపాలెం-నంబూరు మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం కోసం నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వీరులపాడు, కంచికచర్ల మండలాల్లో 297 ఎకరాల భూమిని సేకరించాలని అధికారులు నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు వల్ల పొలాలకు వెళ్లే దారులు మూసుకుపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ ఈ సమస్యలను పరిశీలిస్తూ, త్వరలో రైతుల అభిప్రాయాలను స్వీకరించి, ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కంచికచర్ల మండలం పరిటాల వద్ద ఒక కొత్త రైల్వే స్టేషన్ కూడా నిర్మించనున్నారు.కొత్త రైల్వే లైన్ కోసం వీరులపాడు, కంచికచర్ల మండలాల్లోని 8 గ్రామాల్లో భూసేకరణ జరగనుంది. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే, ఈ రైల్వే లైన్ నిర్మాణం వల్ల తమ పొలాలకు వెళ్లే డొంక రోడ్లు మూసుకుపోతాయని, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని రైతులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలను నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. త్వరలో 20(%జు%) నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత, గ్రామాల్లో సభలు నిర్వహించి రైతుల అభిప్రాయాలను సేకరిస్తామని ఆర్డీవో తెలిపారు. ఆ తర్వాత, ఉన్నతాధికారులతో చర్చించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కంచికచర్ల మండలంలోని గొట్టుముక్కలలో 50.490 ఎకరాలు, పరిటాల 72.425 ఎకరాలు. వీరులపాడు మండలం జుజ్జూరులో 28.894 ఎకరాలు, గూడెంమాధ వవరంలో 7.712 ఎకరాలు, చెన్నారావుపాలెంలో 26.459 ఎకరాలు, పెద్దాపురంలో 50.92 ఎకరాలు. అల్లూరులో 43.152 ఎకరాలు, నరసింహారావుపాలెంలో 17.445 ఎకరాల భూమి అవసరం పడుతోంది. ఈ మేరకు భూసేకరణపై ఫోకస్ పెట్టారు.

# ఏపీలో కొత్త ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్.. తొలిసారి ఎగరనున్న భారీ బోయింగ్ విమానం, ఫుల్ జోష్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులను వేగవంతం చేసింది. వచ్చే ఏడాది జూన్ నాటికి విమానాలు ఎగరాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 92% పనులు పూర్తయ్యాయి. బోయింగ్ విమానంతో ట్రయల్ రన్ డిసెంబర్-జనవరిలో నిర్వహించనున్నారు. అలాగే విశాఖపట్నం నుంచి భోగాపురం విమానాశ్రయానికి కనెక్టివిటీపై కూడా అధికారులు ఫోకస్ పెట్టారు. ఉత్తరాంధ్రవాసుల కల నెరవేరనుంది, అల్లూరి సీతారామరాజు పేరుతో ఈ విమానాశ్రయం త్వరలో అందుబాటులోకి రానుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విమానాశ్రయాలపై ఫోకస్ పెట్టింది. కొత్త ఎయిర్‌పోర్టులతో పాటుగా ఇప్పటికే ఉన్న వాటిలో మెరుగైన సౌకర్యాలు కల్పిండచంతో పాటుగా.. కేంద్రం సహకారంతో కొత్తగా విమాన సర్వీసుల్ని కూడా తీసుకొస్తోంది. అయితే ఏపీకి సంబంధించి కీలకమైన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పనుల్ని వేగవంతం చేశారు. వచ్చే ఏడాది ఎట్టిపరిస్థితుల్లో ప్రారంభించాలని భావిస్తున్నారు. మరికొన్ని నెలల్లోనే విమనాలు ఎగరడం ఖాయం అంటున్నారు. విమానాశ్రయా నికి సంబంధించి ఇప్పటికే 92 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనుల్ని కూడా వేగవంతం చేశారు. భోగాపురం విమానాశ్రయానికి 2019 ఫిబ్రవరిలో అప్పటి సీఎం చంద్రబాబు శంకస్థాపన చేసిన సంగతి తెలిసిందే. మళ్లీ 2023 మే 3న అప్పటి ముఖ్యమంత్రి జగన్ మరోసారి భూమిపూజ నిర్వహించారు. అయితే కూటమి అధికారంలోకి రాగానే కేంద్రం సహకారంతో పనుల్ని వేగవంతం చేసింది. ఈ విమానాశ్రయం కోసం 2,708.26 ఎకరాలు కేటాయించారు.. డిసెంబర్ 2026నాటికి పనులు ముగించేందుకు గడువు ఉండగా.. వచ్చే ఏడాది జూన్ నాటికి ముగించాలని చూస్తున్నారు. భోగాపురం విమానాశ్రయానికి సంబంధించి ట్రయల్ రన్ నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ డిసెంబరు నెలాఖరు, జనవరిలో బోయింగ్ విమానంతో రన్‌వేపై ట్రయల్ రన్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారట. ఇప్పటికే (నాలుగు నెలల క్రితం) చిన్న విమానంతో ట్రయల్ రన్ పూర్తి చేసిన సంగతి తెలిసిందే.ఇక్కడ టెర్మినల్ బిల్డింగ్ 81 వేల చ.మీ విస్తీర్ణంలో ఉంది.. రన్ వే ఏకంగా 3.8 మీటర్ల పొడవున ఉంది. ఏరో బ్రిడ్జిలు 22 కాగా.. ప్రారంభంలో ఏడాదికి 60 లక్షలమందికి సేవలు అందిస్తారని భావిస్తున్నారు. తొలి దశలో అంచనా వ్యయం రూ.4,750 కోట్లుగా నిర్ణయించారు. విశాఖపట్నం బీచ్ రోడ్ నుంచి ఆరు వరుసల రోడ్డును అభివృద్ధి చేయనున్నారు. బీచ్ కారిడార్, మెట్రోను విమానాశ్రయానికి అనుసంధానం చేసే పనులు ఉన్నాయి. విశాఖపట్నం నుంచి భోగాపురం వచ్చేందుకు 15 మార్గాలను అప్‌గ్రేడ్ చేయాలి. నేషనల్ హైవే-16లో పోలిపల్లి దగ్గర నిర్మించిన ట్రంపెట్ నుంచి స్పీడ్ యాక్సెస్ రోడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేశారు.భోగాపురం ఎయిర్‌పోర్ట్ విజయనగరానికి 25 కిలో మీటర్లు, విశాఖపట్నానికి 55 కిలో మీటర్లు, శ్రీకాకుళానికి 65 కిలో మీటర్ల దూరంలో ఉంది. మిగిలిన పనుల్ని పూర్తిచేసి వచ్చే ఏడాది జూన్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. మొత్తం మీద ఉత్తరాంధ్రవాసుల కల నెరవేరబోతోంది.. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాది నాటికి అందుబాటులోకి రానుంది. ఇప్పటికే విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం కాగా.. భోగాపురానికి కూడా అదే హోదా వస్తుంది. భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టిన సంగతి తెలిసిందే.

# అమెరికాలో ముగిసిన 43 రోజుల ప్రభుత్వ షట్‌డౌన్.. ట్రంప్ సర్కారుకు అసలైన పరీక్ష ఏంటంటే..

అమెరికా చరిత్రలో అతి పొడవైన 43 రోజుల ప్రభుత్వ షట్‌డౌన్ చివరికి ఎట్టకేలకు ముగిసింది. రాయిటర్స్ నివేదిక ప్రకారం.. ఆహార సహాయాన్ని పునరుద్ధరించడానికి, సమాఖ్య ఉద్యోగులకు వేతనాలు చెల్లించడానికి, విమాన-ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను తిరిగి ప్రారంభించడానికి అమెరికా కాంగ్రెస్ బుధవారం నాడు తుది ఒప్పందాన్ని ఆమోదించింది. రిపబ్లికన్ పార్టీ ఆధిపత్యంలోని హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ 222-209 ఓట్ల తేడాతో నిధుల బిల్లును ఆమోదించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ఉన్నప్పటికీ, డెమోక్రాట్లు తీవ్రంగా వ్యతిరేకించారు. సెనేట్‌లో ఈ బిల్లుకు ఇప్పటికే ఆమోదం లభించగా, ట్రంప్ బుధవారం తర్వాత సంతకం చేయనున్నట్లు వైట్ హౌస్ ప్రకటించింది. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ నిధులు జనవరి 30 వరకు పొడిగించబడతాయి. అయితే దీని వల్ల అమెరికా జాతీయ రుణం 38 ట్రిలియన్ డాలర్లకు చేరుకొని, ఏటా సుమారు 1.8 ట్రిలియన్ డాలర్లను పెంచే పరిస్థితి ఏర్పడుతుందని విశ్లేషకులు హెచ్చరించారు. ఈ షట్‌డౌన్ ప్రధానంగా ఫెడరల్ హెల్త్ ఇన్సూరెన్స్ సబ్సిడీల పొడిగింపుపై ఉద్భవించిన రాజకీయ ప్రతిష్టంభనతో మొదలైంది. సెనేట్, హౌస్ మధ్య బడ్జెట్ ఒప్పందంపై అనేక వారాలుగా చర్చలు సాగాయి కానీ అవి విఫలమయ్యాయి. అరిజోనాకు చెందిన రిపబ్లికన్ ప్రతినిధి డేవిడ్ ష్వీకెర్ట్ ఈ పరిణామాన్ని వ్యంగ్యంగా వివరిస్తూ.. ఇది సీన్‌ఫెల్డ్ ఎపిసోడ్‌లా ఉంది. కథాంశం లేని కామెడీ! 48 గంటల్లో ముగుస్తుందని అనుకున్నాం, కానీ 43 రోజులు గడిచాయని అన్నారు. డెమోక్రాట్లు ఈ బిల్లును పూర్తి విజయం కాని తాత్కాలిక పరిష్కారం”గా పేర్కొన్నారు. హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ సబ్సిడీల పొడిగింపు విషయంలో హామీ ఇవ్వలేదని వారు విమర్శించారు. న్యూజెర్సీకి చెందిన డెమోక్రటిక్ ప్రతినిధి మికీ షెర్రిల్ మాట్లాడుతూ.. తన పదవీ విరమణకు ముందు చివరి ప్రసంగంలో ఈ బిల్లును తీవ్రంగా ఖండించారు. పిల్లల ఆహారం తీసివేసి, ఆరోగ్య సంరక్షణను తగ్గించే పరిపాలనకు కాంగ్రెస్ ముద్ర వేయకండి. నేవీ మాదిరిగా, ఓడను వదులుకోకండని అన్నారు. రాయి టర్స్/ఇప్సోస్ తాజా సర్వే ప్రకారం 50 శాతం అమెరికన్లు షట్‌డౌన్‌కు రిపబ్లికన్లను నిందించగా.. 47 శాతం మంది డెమోక్రాట్లను నిందించారు. అంటే ఈ వివాదం రెండు పార్టీలకూ రాజకీయంగా దెబ్బతీసినట్లేనని చెప్పవచ్చు.

## హైదరాబాద్‌లోని ఆ ప్రాంతంలో గజం రూ.3.40 లక్షలు..

హైదరాబాద్: హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ బూమ్ గత కొన్నేళ్లలో భారీగా పెరిగిపోయింది. నగరంలో ఎక్కడ చూసినా గజం లక్షల్లో పలుకుతోంది. ఇక సర్కార్ భూములను విక్రయించేందుకు ప్రభుత్వం నిర్వహించే వేలంలో రికార్డు ధరలు మోగుతున్నాయి. తాజాగా రాయదుర్గంలో చదరపు గజానికి ఏకంగా రూ.3.40 లక్షలు పలికి అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. అయితే 8 ఏళ్లలోనే ఆ భూమి ఏకంగా 4 రెట్లు పెరగడం గమనార్హం. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఇక హైదరాబాద్ , నగర చుట్టు పక్కల జరుగుతున్న అభివృద్ధితో.. రియల్ ఎస్టేట్ రంగం అంచనాలకు మించి రికార్డులు సృష్టిస్తోంది. నగరంలో కీలక ప్రాంతాల్లో భూముల ధరలు చూస్తే.. కళ్లు తిరిగిపోవాల్సిందే. సామాన్యులే కాదు.. ధనవంతులు కూడా కొనలేని రీతిలో భూముల ధరలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూములు కూడా.. హైదరాబాద్‌లో ఉండటంతో.. అది బంగారు బాతులా మారింది. దీంతో రాష్ట్ర ఖజానా నింపేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడూ భూములను విక్రయిస్తూ ఉంటుంది. వేలం ద్వారా ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతుంది. తాజాగా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) నిర్వహించిన వేలంలో రికార్డు ధర పలికింది. హైదరాబాద్ నాలెడ్జ్ సిటీకి మధ్యలో ఉన్న రాయదుర్గం ప్రాంతంలో వేలం నిర్వహించగా.. కళ్లు బైర్లుకమ్మే ధర వచ్చింది. ఒక ఎకరం భూమిని వేలం వేయగా.. ఒక్కో చదరపు గజానికి రూ.3,40,000ల చొప్పున గణనీయమైన ధర పలికి.. అందర్నీ షాక్‌కు గురి చేసింది. ఒక చదరపు గజానికి రూ.3.40 లక్షల రికార్డు స్థాయ ధరతో తాజాగా నిర్వహించిన ఈ వేలం.. గత రికార్డును బద్దలు కొట్టింది. గతంలో 2017లో ఇదే ప్రాంతంలో చదరపు గజం రూ.88 వేలు పలికింది. కానీ గత 8 ఏళ్లలోనే ఆ భూమి ధర ఆకాశాన్నంటడంతో అంతా అవాక్కయ్యారు. ఈ కొత్త ధర పాత రికార్డు కంటే 4 రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఈ 4 రెట్ల ధర కేవలం 8 ఏళ్లలోనే రావడం గమనార్హం. రాయదుర్గం హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో గజం రూ.3.40 లక్షలు పలికినట్లు టీజీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ కె.శశాంక వెల్లడించారు. మొత్తం 4700 గజాల స్థలాన్ని విక్రయించగా.. రూ.159.80 కోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇక రాయదుర్గం భూమికి ఇంతటి భారీ ధర పలకడానికి పలు కారణాలు ఉన్నాయి. నాలెడ్జ్ సిటీలోని బొటిక్ మిక్స్‌డ్ యూజ్ ప్లాట్‌కు ఉన్న బలమైన డిమాండేనని తెలుస్తోంది. అక్కడ పరిమితంగా, అధిక నాణ్యత గల స్థలాలకు ఎంతటి అపారమైన విలువ లభిస్తుందో ఈ వేలం రుజువు చేసిందని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు. అత్యంత ఖరీదైన ఈ వేలం.. హైదరాబాద్ నగరాన్ని అగ్రశ్రేణి పెట్టుబడి గమ్యస్థానంగా మరింత పటిష్టం చేస్తుందని చెబుతున్నారు. అదే సమయంలో ఇది రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సమకూర్చినట్లు తెలిపారు.

## తెలంగాణలో వారందరికీ గుడ్‌న్యూస్.. ఒక్కొక్కరికీ రూ.లక్ష సాయం.. ఇప్పటికే రూ.లక్ష జమ



హైదరాబాద్: జాతీయ స్థాయిలో తెలంగాణ సత్తా చాటాలనే ఉద్దేశంతో.. సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు ఎంపికైన అభ్యర్థులకు రేవంత్ రెడ్డి సర్కార్ రూ.లక్ష ఆర్థిక సహాయం అందించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు మెయిన్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులై.. ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి కూడా మరో రూ.లక్ష ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇక మెయిన్స్‌కు తెలంగాణ నుంచి 202 మంది అర్హత సాధించగా.. 40 మంది పాస్ అయి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. త్వరలోనే వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది. దేశవ్యాప్తంగా అఖిల భారత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ వంటి ఉద్యోగాల భర్తీకి సంబంధించి.. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) విడుదల చేసిన సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్ష ఫలితాలు వెలువడ్డాయి. దేశం మొత్తం ఈ ఏడాది ఆగస్ట్ 22వ తేదీ నుంచి ఆగస్ట్ 31వ తేదీ వరకు ఈ మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో మొత్తం 2736 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. వీరు ఇంటర్వ్యూ, పర్సనాలిటీ టెస్ట్ రౌండ్‌కు సెలెక్ట్ అయినట్లు యూపీఎస్సీ వెల్లడించింది. ఈ క్రమంలోనే సివిల్స్ మెయిన్స్‌లో పాస్ అయిన అభ్యర్థుల రోల్ నంబర్లు, పేర్లతో వేర్వేరుగా లిస్టులను యూపీఎస్సీ తమ వెబ్‌సైట్‌లో ఉంచింది. ఇక తాజాగా విడుదలైన సివిల్స్ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. గతేడాది నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షలో 202 మంది అభ్యర్థులు.. ఉత్తీర్ణులు కాగా.. వారు మెయిన్స్ రాయగా.. 43 మంది అభ్యర్థులు పాస్ అయి.. ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. అయితే సివిల్స్ రాసేవారిని ప్రోత్సహించడంలో భాగంగా తెలంగాణలోని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఇప్పటికే ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంలో భాగంగా.. సివిల్స్ ప్రిలిమ్స్ పాసై.. మెయిన్స్ ఎంపికైన వారికి ఒక్కొక్క అభ్యర్థికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ ఏడాది గానూ మెయిన్స్‌కు క్వాలిఫై అయిన 202 మంది అభ్యర్థులకు ఇప్పటికే రూ.లక్ష చొప్పున అందించారు. ఇప్పుడు వారిలో 43 మంది మెయిన్స్ దాటి.. ఇంటర్వ్యూలకు సెలెక్ట్ కావడంతో.. వారికి కూడా మరో రూ.లక్ష చొప్పున ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది. గతేడాది ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన 140 మంది అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందింది. వారిలో 20 మంది మెయిన్ పరీక్షలో క్వాలిఫై అయ్యారు. ఇక ఈ ఏడాది 202 మందికి ప్రిలిమ్స్ తర్వాత సర్కార్ ఆర్థిక సహాయం ఇవ్వగా.. వారిలో 43 మంది ఇంటర్వ్యూ వరక చేరడం విశేషం. ఈ 43 మంది అభ్యర్థులకు త్వరలోనే మరో రూ.లక్ష చొప్పున సీఎం రేవంత్ రెడ్డి అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. సీనియర్ సివిల్ సర్వీసెస్ అధికారులతో మాక్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయడంతో పాటు ఇంటర్వ్యూ సమయంలో ఢిల్లీలో ఉచిత వసతి అందిస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణలో ఎముకలు కొరికే చలి.. ఈ జిల్లాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాబోయే వారం రోజులు ఇదే తరహా చలి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ ఫ్లూ లక్షణాలపై జాగ్రత్త వహించాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత గణనీయంగా పెరగడంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంది. కొమురం భీం- ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ)లో మంగళవారం రాత్రి అత్యంత కనిష్ఠంగా 10.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. హైదరాబాద్ శేరిలింగంపల్లి హెచ్‌సీయూ ప్రాంతంలో 14.8 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఉదయం పొగమంచు, చలిగాలులు, రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో సగటున 4 నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పడిపోయాయని తెలిపారు. ఈ నెలలో సగటు ఉష్ణోగ్రతలు 13 నుంచి 17 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందన్నారు. రాబోయే వారం రోజులు ఇదే తరహా చలి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమురం భీం- ఆసిఫాబాద్, నల్గొండ, భద్రాచలం, రామగుండం, రంగారెడ్డి, యాదాద్రి-భువనగిరి, పటాన్‌చెరు, నిజామాబాద్, హైదరాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ శివారు హయత్‌నగర్ ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 26 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉన్నా.. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రం అత్యల్పానికి పడిపోతాయన్నారు. చాలా ప్రాంతాల్లో 16 డిగ్రీలకు తగ్గే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ డైరెక్టర్ (డీహెచ్) రవీందర్ నాయక్ తెలిపారు. రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దని డాక్టర్లను వెంటనే కలవాలన్నారు. గర్భిణులు, ఐదేళ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు లేదా అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాలన్నారు. మరో వారం రోజులు ఇదే తరహా వాతావరణం ఉంటుందన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తెలంగాణలో కొత్త రైల్వే లైన్.. ఈ ప్రాంతాలకు మహర్దశ, నోటిఫికేషన్ జారీ



హైదరాబాద్: మహబూబ్‌నగర్- డోన్ రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. త్వరలోనే భూసేకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే రైళ్ల రాకపోకలు మెరుగుపడటంతో పాటు సరకు రవాణా సామర్థ్యం పెరిగి, దక్షిణ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది. ట్రైన్ ప్రయాణికులకు శుభవార్త. మహబూబ్‌నగర్- డోన్ రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ఈ కీలక ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం బుధవారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 20ఏ ప్రకారం.. ఈ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టు కోసం భూములు ప్రజా ప్రయోజనాలకు అత్యవసరం అని కేంద్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ నిర్ణయం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో అవసరమైన భూములను సేకరించేందుకు రైల్వే శాఖకు అధికారికంగా మార్గం సుగమమైంది. నోటిఫికేషన్ జారీ అయిన తేదీ నుంచి 30 రోజుల వ్యవధిలోగా భూముల యజమానులు తమ అభ్యంతరాలను రాతపూర్వకంగా సమర్పించవచ్చు. ఈ అభ్యంతరాలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, మహబూబ్‌నగర్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. సమర్పించిన అభ్యంతరాలు, ఇతర వివరాలను అధికారులు పూర్తిగా సమీక్షించిన తర్వాతే భూసేకరణపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా పూర్తి చేయాలని రైల్వే శాఖ ఆదేశించింది. మహబూబ్‌నగర్-డోన్ మార్గం దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన రైల్వే కారిడార్లలో ఒకటి. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతుంది. సింగిల్ లైన్ కావడం వల్ల ఈ మార్గంలో రైళ్ల రాకపోకలకు జాప్యం జరిగేది, ముఖ్యంగా రద్దీ సమయాల్లో రైళ్లు గంటల తరబడి నిలిచిపోయే పరిస్థితి ఉండేది. దక్షిణ మధ్య రైల్వే తెలిపిన వివరాల ప్రకారం.. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు ముఖ్యంగా రెండు ప్రధాన లక్ష్యాలను సాధించడానికి ఏర్పాటు చేస్తున్నారు. డబ్లింగ్ పూర్తయితే ఈ మార్గంలో అదనపు ప్యాసింజర్ రైళ్లను నడపవచ్చు. ప్రస్తుతం ఉన్న రైళ్ల ప్రయాణ సమయం తగ్గుతుంది. వేగంగా, సమయానికి రైళ్లు గమ్యస్థానాలకు చేరుకోగలుగుతాయి. ఈ మార్గం ద్వారా బొగ్గు, సిమెంట్, ఆహార ధాన్యాల వంటి సరకు రవాణా జరుగుతుంది. డబ్లింగ్‌తో సరకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది, తద్వారా స్థానిక పరిశ్రమలకు, వాణిజ్య కార్యకలాపాలకు ఊతం లభిస్తుంది. ఈ ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది. మెరుగైన రైలు కనెక్టివిటీ వల్ల ఈ ప్రాంతంలో పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ డబ్లింగ్ పనులు పూర్తయితే.. దక్షిణ భారతం వైపు వెళ్లే రైల్వే నెట్‌వర్క్ మరింత పటిష్టమవుతుందని రైల్వే అధికారులు భావిస్తున్నారు.

## తెలంగాణలో అంతర్జాతీయ చేపల ఎగుమతి కేంద్రం.. 13 ఎకరాల్లో రూ.47 కోట్లతో, ఈ ప్రాంతంలోనే..!



హైదరాబాద్: తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి మంచినీటి చేపల ఎగుమతుల కేంద్రం ఏర్పాటు కానుంది. దేశంలోనే చేపల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నందున ఈ కేంద్రాన్ని రూ.47 కోట్లతో రంగారెడ్డి జిల్లా కొహెడలో నిర్మించనున్నారు. ఈ కేంద్రం ద్వారా మత్స్య పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు వస్తాయని, స్థానికంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు. మంచినీటి చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి మంచినీటి చేపల (ఇన్‌లాండ్ ఫిషరీస్) ఎగుమతుల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఫిషరీస్ హబ్ ఏర్పాటుతో మత్స్య పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం కేంద్రం రూ.47 కోట్లను మంజూరు చేసింది. ఫిషరీస్ కేంద్రాన్ని హైదరాబాద్ శివారు రంగారెడ్డి జిల్లా కొహెడలో మొత్తం 13 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చెన్నైకి చెందిన ‘కులు’ కన్సల్టెన్సీ సంస్థ ద్వారా సమగ్ర ప్రాజెక్టు రిపోర్టును తయారు చేయించింది. ఈ నిర్మాణం కోసం ఇటీవల టెండర్లను కూడా పిలిచింది. దేశంలో జలాశయాలు, డ్యామ్‌లు, చెరువులు, కుంటల్లో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం దేశీయంగా ఏటా 147.57 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతోంది. అయితే, ఇందులో కేవలం 42% మాత్రమే స్థానికంగా వినియోగం అవుతుండగా.. 6% మాత్రమే దేశీయ మార్కెట్లలో ఎగుమతి అవుతోంది. మిగిలిన ఉత్పత్తులు నిరుపయోగంగా మారుతున్నాయి. ఈ వృథాను అరికట్టి, అధికంగా ఉన్న ఉత్పత్తిని అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి చేసేందుకు వీలుగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మంచినీటి చేపల ఉత్పత్తిని ప్రోత్సహించే ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి యోజన పథకం అమలులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు కేంద్ర ప్రభుత్వ అధ్యయనంలో తేలింది. తెలంగాణలో జలాశయాలతో సహా వివిధ నీటి వనరులలో ఏకంగా 5.73 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చేపల ఉత్పత్తి జరుగుతుండటం ప్రధాన కారణం. 2024లో రాష్ట్రంలో మంచినీటి చేపల ఉత్పత్తి 4,39,513 టన్నులు, మంచినీటి రొయ్యల ఉత్పత్తి 16,532 టన్నులుగా నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.122 కోట్ల వ్యయంతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తూ మత్స్యకారులకు అండగా నిలుస్తోంది. ఈ అంశాలన్నీ కేంద్రం ప్రణాళికకు అనుగుణంగా ఉండటంతో అంతర్జాతీయ ఎగుమతుల కేంద్రాన్ని తెలంగాణకు మంజూరు చేశారు. అంతర్జాతీయ ఎగుమతుల కేంద్రం కావడంతో కేంద్రం ఆదేశాల మేరకు విమానాశ్రయానికి అత్యంత సమీపంలో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రంగారెడ్డి జిల్లా కోహెడ ప్రాంతంలో 13 ఎకరాలను అధికారులు ఎంపిక చేశారు. ఈ ప్రాంతం శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో పాటు జాతీయ రహదారిని ఆనుకుని ఉండటం, కార్గో రవాణాకు, ఆంధ్రప్రదేశ్‌లోని ఓడరేవుల ద్వారా ఎగుమతులకు అనుకూలంగా ఉండటం విశేషం. ఇప్పటికే పదెకరాల భూమిని సేకరించిన అధికారులు, టెండర్ల ప్రక్రియను ఈ నెలలోనే పూర్తి చేసి డిసెంబరులో శంకుస్థాపన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఏడాదిలోగా భవనాల నిర్మాణం పూర్తి చేయనున్నారు. ఈ ఎగుమతుల కేంద్రం ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మత్స్యకారులు, వ్యాపారులు భారీగా లబ్ధి పొందనున్నారు. స్థానికంగా దాదాపు 5,000 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. ఇక్కడ నిర్మించనున్న భారీ హోల్‌సేల్ మార్కెట్‌లో మరో 2,000 మందికి వ్యాపార అవకాశాలు దొరుకుతాయి. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల కారణంగా దేశం నుంచి రొయ్యల ఎగుమతులకు కొంత విఘాతం ఏర్పడిన నేపథ్యంలో ఈ కొత్త కేంద్రం రొయ్యలతో పాటు భారీగా చేపలను ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు కీలక కేంద్రంగా మారుతుందని కేంద్ర మత్స్యశాఖ సంయుక్త కార్యదర్శి నీతూకుమారి ప్రసాద్ పేర్కొన్నారు.

# Another Delhi Blast? Explosion Heard Near Radisson Hotel in Mahipalpur



A brief moment of panic gripped Delhi's Mahipalpur area on Thursday morning after the police received a call reporting an explosion near the Radisson Hotel.Delhi Explosion Sound Near Radisson Hotel in Mahipalpur Turns Out to Be Bus Tyre Burst According to officials, the PCR call was made at 9:18 AM by a woman who claimed to have heard a loud blast-like sound in the vicinity. Multiple police teams and a bomb disposal squad were immediately dispatched to the spot to verify the report.However, after a thorough inspection, no suspicious object or trace of an explosion was found in the area. Later, it was confirmed that the sound had actually come from a bus tyre burst, which led to the confusion.This false alarm in Mahipalpur, Delhi, comes amid heightened security following the November 11 Red Fort car blast that killed eight and sparked nationwide anti-terror operations.Meanwhile, DMRC wrote," Lal Quila Metro Station will remain closed till further notice due to security reasons. All other stations are functional as normal."

# Chanakya Exit Poll Predicts NDA Sweep in Bihar; Caste Equations Favour BJP-Led Alliance



The Today's Chanakya Exit Poll has predicted a decisive victory for the BJP-led National Democratic Alliance (NDA) in the Bihar Assembly Election 2025, suggesting that the ruling alliance has successfully consolidated key caste groups and maintained a strong lead across most regions of the state.According to the exit poll projections, the NDA is likely to win 160 ± 12 seats in the 243-member Assembly, while the RJD-led Mahagathbandhan (MGB) is expected to secure 77 ± 12 seats. Other parties and independents are predicted to bag 6 ± 3 seats, indicating a clear margin in favour of the ruling coalition.In terms of vote share, the survey estimates that the NDA will garner 44% ± 3%, the Mahagathbandhan around 38% ± 3%, and Others approximately 18% ± 3%. These numbers signal a strong position for the BJP and its allies as the state awaits counting day results.Analysts say these figures suggest a consolidation of the NDA's upper caste and non-Yadav OBC vote bank, while the opposition's strength remains limited to Muslim and Yadav communities. This demographic tilt appears to have given the NDA a clear edge in most regions, particularly in Bhojpur, Mithilanchal, and Magadh, where support for Nitish Kumar's governance model remains strong. Meanwhile, the Mahagathbandhan is expected to perform better in Seemanchal and Kosi, regions with higher Muslim-Yadav population density.Political observers believe that women's increased participation, welfare delivery schemes, and stable governance under Nitish Kumar may have further strengthened NDA's appeal.If the Today's Chanakya projections hold true, the NDA could be on course for another term in Bihar, with the RJD once again falling short of power despite high expectations.

# TDP Will Honour Every Dedicated Party Worker: MLA Eluri Sambasiva Rao



Royal Journalism, Parchur — November 13:Telugu Desam Party (TDP) will ensure due recognition and respect for every dedicated worker who has tirelessly contributed to the party's growth, said Parchur MLA Eluri Sambasiva Rao. He made these remarks during the swearing-in ceremony of the newly formed Mandal, Cluster, Unit, Village, and Booth Committees held at his camp office on Thursday.The event began with MLA Eluri paying floral tributes to the statue of late N.T. Rama Rao, founder of the Telugu Desam Party. Later, he unfurled the party flag and administered the oath of allegiance to the new committee members, who pledged to abide by party principles and work with dedication.Party's Strength Lies in Its Workers"TDP's return to power was possible because of the strong organizational network built from the grassroots — at the cluster, unit, and booth levels," Eluri said."Every worker's sacrifice and commitment is invaluable. The party will continue to recognize and honour all those who have stood by it through thick and thin," he added.Call to Counter YSRCP's False PropagandaThe MLA urged party workers to counter the misinformation being spread by the ruling YSR Congress Party (YSRCP)."The YSRCP is spreading malicious propaganda to mislead people. It is the duty of every TDP worker to expose their lies and take our party's ideals and development initiatives to the public," he said."The Telugu Desam government has always earned the people's trust through genuine development and transparent governance," he asserted.Focus on Winning Local Body ElectionsMLA Eluri directed the cadres to focus on the upcoming local body elections, terming victory in these polls as crucial for the party's future."Every leader and worker must strive collectively to ensure TDP's success in each Mandal, Village, and Booth. These victories will lay the foundation for a stronger party organization," he said.Recognizing the Service of Loyal WorkersEluri said that those who stood by the party during its toughest times are now being rewarded with honourable positions."Dedicated workers have been appointed to key posts in Market Committees, Irrigation Committees, Temple Trust Boards, State Corporations, and PACS bodies," he revealed.Development Projects Worth Crores CompletedHighlighting the constituency's development works, Eluri detailed the massive infrastructure projects completed in recent years:

•80 crore for CC roads
•60 crore for R&B roads
•16 crore for PIU roads
•10 crore under CM's Relief Fund
•3 crore for KWD development
•3.5 crore for drainage works
•1.5 crore for NSP canal improvements"These projects reflect our commitment to the all-round development of the constituency," the MLA stated.Grand Celebration AtmosphereThe swearing-in ceremony was held amid a festive atmosphere, attended by thousands of enthusiastic party workers. MLA Eluri cut a cake and congratulated the newly elected committee members. State Corporation Directors Tirumalsetti Srihari, Shaik Shamsuddin, Koduri Sesha Brahmachari, Karumanchi Krishna, and Hussain were felicitated with garlands and shawls.Market Committee Chairman Gunji Venkata Rao, Mandal TDP Presidents Tati Nageswara Rao, Naidu Hanumantha Rao, Nallapuneni Rangayya Chowdary, Shaik Shamsuddin, and Tirumalsetti Srihari were among those who participated.



# How Did Terrorists Use Al-Falah University's Building 17, Room 13 for Delhi Blast Plot?

Investigators probing the blast near Red Fort have traced crucial planning activity to Al Falah University in Faridabad. What looked like a regular academic setting has now been identified as a meeting ground for four doctors linked to Pakistan based Jaish e Mohammad. The university has maintained that it had no role in their alleged activities.Investigators say the four doctors put together a fund of Rs 30 lakh to prepare for attacks across Delhi.Fresh reports indicate that the group had marked December 6 for possible serial blasts in the National Capital Region. The date coincides with the anniversary of the 1992 Babri mosque demolition.The entire fund was kept with Dr Umar Mohammad. Using part of the money, the group purchased nearly 26 quintals of NPK fertilizer from markets in Gurugram, Nuh, and nearby areas. The fertilizer cost about Rs 3 lakh.Officials believe this material was meant for making Improvised Explosive Devices. It has now become a key component of the case.The Al Falah campus covers 70 acres and sits around 27 km from the Haryana Delhi border.Amid the routine movement of students and staff,




one room inside Building 17 gradually turned into the suspects' meeting hub.Dr Umar and the others frequently gathered inside Room 13, which belonged to Dr Muzammil. Investigators think several discussions on possible attacks in Delhi and parts of Uttar Pradesh took place there.The suspects first planned to move chemicals from the university laboratory for their explosives.The lab is only a short walk from Muzammil's room. According to investigators, Dr Umar and Dr Shaheen managed to take out the required chemicals and then shifted them to rented houses in Dhauj and Taga villages in Faridabad.Police have sealed Room 13 as part of the probe. Officers found several electronic devices, pen drives, and two diaries filled with encrypted notes and code words. The word operation appeared several times.Forensic teams have detected chemical traces in both the room and the laboratory. Investigators now believe that the group mixed ammonium nitrate with an oxidizer to prepare explosive material.Sources earlier confirmed the use of ANFO, a combination of ammonium nitrate and fuel oil, in the Red Fort blast. During raids in Faridabad, police recovered more than 2,000 kg of explosive material. This included 350 kg of ammonium nitrate.Al Falah University has strongly condemned the blast and distanced itself from the suspects.In an official statement, the administration said, "We have also learnt that two of our doctors have been detained by the Investigating Agencies. We wish to make it clear that the University has no connection with the said persons apart from them working in their official capacities with the University. "Vice Chancellor Bhupinder Kaur Anan also criticised what she described as unfounded claims that could damage the university's reputation.

# Shocking Visuals: Mega Bridge Collapses Live!




The degree and nature of the human constructions are largely volatile in front of the god's creations. A similar scenario was observed in China as a mega bridge collapsed in a matter of seconds, and this could have potentially affected thousands of lives.A massive landslide caused the collapse of the Hongqi Bridge in China's Sichuan Province, sending shockwaves across the region. The 758-metre-long bridge, which connected Sichuan to Tibet, came crashing down after days of heavy rainfall weakened the mountain slopes. bridge splitting and falling into the river below within seconds. Authorities had fortunately closed the structure earlier that day after detecting cracks and unstable terrain, preventing what could have been a major tragedy .Investig ations are underway to assess whether structural flaws or geological instability were contributing factors. The incident has raised serious questions about the safety of infrastructure built in mountainous and rain-prone areas.Chinese authorities have begun monitoring nearby regions to prevent similar disasters. The Hongqi Bridge collapse stands as a reminder of nature's power and the urgent need for stronger engineering safeguards amid increasingly unpredictable weather patterns.

## Can Revanth Reddy successfully save Jubilee Hills?



Winning any assembly election while in power of quintessential importance for the ruling party and as similar situation is now being observed by Telangana chief Minister Revanth Reddy. He gave his absolute everything for the recent Jubilee Hills election and the polling process was completed on November 11.While we patiently wait for the election results to come out on November 14, there is an interesting discussion happening in the Telangana political circles.The Jubilee Hills Assembly constituency is in the heart of the Hyderabad city and Revanth Reddy himself stays in this Jubilee Hills segment. So it is a fact to say that winning this assembly seat is of great importance to the chief minister and also his ecosystem.Now the latest post election survey reports have clearly suggested that Congress is likely to win the Jubilee Hills Assembly seat and this could come as a major relief to chief minister Revanth Reddy.While holding a position of power as big as the chief minister, it is essential that Revanth Reddy gets this Jubilee Hills constituency absolutely bang on point. This is perhaps the reason why he nominated Naveen Yadav for this crucial constituency in order to bring the caste equations into play.Luckily for Revanth Reddy, the latest updates are suggesting that he is likely to secure the Jubilee Hills seat for Congress by a comprehensive margin. In that case, Revanth could potentially put his hand up as the strongest leader in Congress, which is badly what he needs now.

## 6 Indians Killed: What's Punishment For American Teen



as we had been extensively reporting in the recent past, the number of shocking fatal crimes against the Indian population in the United States has been on a constant rice. We have another one such incident now that happened in 2023.A Texas court sentenced 19-year-old Luke Garrett Resecker to 65 years in prison for causing a car crash that killed six Indian-origin people in December 2023.The tragic accident took place on U.S. Highway 67 near Cleburne, when Resecker, driving a 2014 Chevrolet Silverado, crossed into oncoming traffic and collided head-on with a minivan carrying the family. The victims included four adults and two children aged 9 and 10, all from India. They were returning from a trip to the Fossil Rim Wildlife Center when the accident occurred. Investigators revealed that Resecker was under the influence of THC, the psychoactive compound found in marijuana.Police recovered marijuana, a vape pen, and THC wax from his vehicle. Toxicology tests later confirmed he had active THC in his system at the time of the crash. The impact of the collision was so severe that six passengers in the minivan died instantly, while one survivor was left paralyzed.During the trial, prosecutors argued that Resecker's reckless behavior and drug use led to the devastating loss of innocent lives. But the court understood the gravity of the situation and sentenced him to 65 years in prison.

## New OPT Program In USA: More Trouble For Indians?



The United States government led by its president Donald Trump has been doing everything in their power to suffocate the immigration population.The Trump administration is reportedly considering introducing new regulations to restrict the Optional Practical Training (OPT) program, which allows international students, particularly those from India and China, to work in the United States after completing their academic studies.The OPT program currently enables students to work for up to one year, with STEM graduates allowed an additional two years of extension.However, the proposed changes aim to tighten eligibility, reduce the duration of stay, and increase oversight on employers hiring OPT students.Officials claim the move is intended to protect American workers and prevent misuse of the program. They argue that some companies exploit OPT by hiring foreign graduates at lower wages instead of U.S. citizens.Critics, however, say that such a decision could discourage international talent from pursuing education in American universities and harm the country's global competitiveness.The proposal, if implemented, would affect hundreds of thousands of students currently on OPT, many of whom contribute significantly to the U.S. tech industry. Univer sities and industry leaders have expressed concern that the restrictions could reduce innovation and create uncertainty among foreign students planning to study in the U.S. The plan is still under review and awaits formal approval.

## Jubilee Hills Election: What's Vote Count? When Is Result?




The crucial Jubilee Hills elections are being closely anticipated by the people of the Telugu states and there's a lot of impetus that is being placed on the same. In this context, we have an interesting update and here's a look into the same.The Jubilee Hills Assembly Constituency is set for a crucial bye election, where a total of 4,01,365 voters will take part in choosing their new representative.Among them, there are 2,08,561 male voters, 1,92,779 female voters, and 25 voters from the others category. Out of these, a total of 1,94,631 people have cast their votes in this election. This includes 99,771 men, 94,855 women, and 5 from the others category.The overall polling percentage stands at 48.49 percent, showing nearly half of the total voters have participated in the electoral process.Counting of votes will be carried out on November 14, 2025. The process will begin early in the morning at 8:00 AM. There will be 42 counting tables arranged for the procedure, and the counting will take place in 10 rounds to ensure accuracy and transparency.Election officials and security forces will be present to maintain a smooth counting process. The outcome of this by election is expected to draw wide attention, as Jubilee Hills is one of the key constituencies in Hyderabad. The results will reveal which party or candidate has won the trust of the voters this time.


## Beware Hyderabadis: Harsh Winter Days Ahead



Hyderabad is one of the South Indian cities with a tropical weather condition which is largely enjoyed by the wider sections of the population. But things aren't looking promising now as harsh winter days are projected in the city.As IMD Hyderabad forecasted dry weather across Telangana for next seven days and minimum temperatures likely to be below normal by 2°C to 3°C at isolated pockets over Telang ana during next couple of days.Reporting of low environmental temperature may lead to spread of acute respiratory infections such as seasonal flu. Seasonal flu is an acute and contagious respiratory infection characterized by fever, cough, sore throat, body ache and fatigue and it spreads easily between people when they cough or sneeze. People with seasonal flu are advised to rest at home, drink plenty of fluids, and usually recover on their own within a week.The vulnerable groups such as pregnant women, children under 5 years, older adults (>65 years) and individuals with chronic medical conditions are at greater risk of severe illness and if they develop symptoms like seasonal flu are advised to consult doctor at nearby health facility.This harsh weather could have a strong effect on each of the populations and restraints and caution are advised to the wider sections of the public for the next few days.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# టీ20 వరల్డ్ కప్ ముందు భారత్‌కు గుడ్‌న్యూస్




టీ20 ప్రపంచ కప్ 2026లో తమ టైటిల్‌ను కాపాడుకోవడానికి భారత్ సిద్ధమవుతోంది. ఈ మెగా టోర్నమెంట్‌కు సన్నద్ధమయ్యేందుకు మెన్ ఇన్ బ్లూ అనేక వైట్ బాల్ సిరీస్‌లకు సిద్ధమవుతున్నారు. అయితే ఆసియా కప్ 2025 సమయంలో హార్దిక్ పాండ్యా క్వాడ్రిసెప్స్ కండరాల గాయంతో జట్టుకు బిగ్ షాక్ తగిలింది. అప్పటి నుంచి హార్దిక్ పాండ్యా పాకిస్తాన్‌తో జరిగిన కీలక ఫైనల్‌తో పాటు ఆస్ట్రేలియా పర్యటనకు దూరమయ్యాడు. ఇప్పుడు టీమిండియాకు గుడ్ న్యూస్ వచ్చింది. హార్దిక్ పాండ్యా టీ20 ప్రపంచ కప్‌కు చాలా ముందుగానే తిరిగి రావడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.ఆసియా కప్ 2025 సెమీ-ఫైనల్లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్ తర్వాత హార్దిక్ పాండ్యా తొలిసారిగా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరపున ఆడనున్నాడు. ఈ దేశీయ టీ20 టోర్నమెంట్‌లో హార్దిక్ పాండ్యా మొదటి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. ఆ తర్వాత రాబోయే దక్షిణాఫ్రికాతో వన్డే, టీ20 సిరీస్‌లలో టీమిండియాలోకి తిరిగి వస్తాడు.హార్దిక్ పాండ్యా ప్రస్తుతం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (%చీజూ%)లో కోలుకుంటున్నాడు. నవంబర్ 26న బెంగాల్‌తో జరిగే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ప్రారంభ మ్యాచ్‌కు హార్దిక్ ఫిట్‌గా ఉంటాడని ఓ నివేదిక పేర్కొంది. ఒకవేళ ఏమైనా ఆలస్యమైతే, నవంబర్ 28న పుదుచ్చేరితో జరిగే టోర్నమెంట్ రెండో మ్యాచ్ నాటికి ఈ స్టార్ ఆల్‌రౌండర్ ఖచ్చితంగా యాక్షన్‌లోకి తిరిగి వస్తాడు. గాయం నుంచి కోలుకున్న తర్వాత హార్దిక్ పాండ్యాకు ఎటువంటి విశ్రాంతి ఉండదు. బరోడా తమ అన్ని మ్యాచ్‌లను ఆడనున్న హైదరాబాద్‌కు పాండ్యా నేరుగా చేరుకుంటాడు.

# ముంబై ఇండియన్స్‌లోకి శార్దూల్.. పొరపాటున బాంబు పేల్చిన స్టార్ స్పిన్నర్!

: ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు ఆటగాళ్ల ట్రేడింగ్ విండోలో ఓ సంచలన విషయం బయటపడింది. టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్లో మాట్లాడుతూ.. ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌ను లక్నో సూపర్ జెయింట్స్ నుంచి ముంబై ఇండియన్స్ ట్రేడ్ చేసుకున్నట్లు పొరపాటున ధ్రువీకరించారు. అప్పటివరకు కేవలం ఊహాగానాల్లో ఉన్న ఈ వార్త.. అశ్విన్ కామెంట్స్‌తో ఒక్కసారిగా క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఐపీఎల్ ట్రేడింగ్ విండో ముగియనున్న నేపథ్యంలో శార్దూల్ ఠాకూర్, ముంబై ఆటగాడు అర్జున్ టెండూల్కర్ విషయంలో ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీల మధ్య తీవ్ర చర్చలు జరుగుతున్నాయని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఇది ఆటగాళ్ల పరస్పర మార్పిడి కాదని.. రెండు ఫ్రాంచైజీల మధ్య జరిగే వ్యక్తిగత డీల్స్ అని క్రిక్‌బజ్ వంటి క్రీడా వేదికలు తమ కథనాలలో పేర్కొన్నాయి. ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తూ.. రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్ 'యాష్ కీ బాత్'లో ఓ సంచలన కామెంట్ చేశారు.స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ.. "ముంబై ఇండియన్స్ ఎవరినీ విడుదల చేస్తుందని నేను అనుకోవడం లేదు. తరచూ గాయాలపాలయ్యే దీపక్ చాహర్‌కు ప్రత్యామ్నాయం వెతకడం వారికి పెద్ద సవాలుగా ఉంటుంది. వారు ఇప్పటికే లక్నో నుంచి శార్దూల్ ఠాకూర్‌ను ట్రేడ్ ద్వారా దక్కించుకున్నారు. ఇది జరిగిపోయింది. బహుశా వారు ఓ స్పిన్నర్ కోసం చూసి అతడిని కూడా తీసుకుంటారు" అని రవిచంద్రన్ అశ్విన్ వ్యాఖ్యానించారు. అయితే ఐపీఎల్ ఫ్రాంచైజీలు అధికారికంగా ప్రకటించకముందే ట్రేడింగ్ విషయాన్ని అశ్విన్ బయటపెట్టడం వివాదాస్పదం కావడంతో.. ఆ తర్వాత యూట్యూబ్ ఛానల్ వీడియో నుంచి ఆ భాగాన్ని ఆయన తక్షణమే తొలగించారు.ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఆశ్చర్యకరంగా శార్దూల్ ఠాకూర్ ఐపీఎల్ 2025 మెగా వేలంలో అన్‌సోల్డ్ ఆటగాడిగా మిగిలిపోయాడు. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో మొహ్సిన్ ఖాన్ గాయపడటంతో అతడి స్థానంలో శార్దూల్‌ను జట్టులోకి తీసుకున్నారు.సీజన్ ఆరంభంలో ఆడిన తొలి రెండు మ్యాచ్‌లలో 6 వికెట్లు పడగొట్టి అద్భుతంగా రాణించినప్పటికీ, ఆ తర్వాత అదే జోరును కొనసాగించలేకపోయాడు. మొత్తం 10 మ్యాచ్‌లలో శార్దూల్ 13 వికెట్లు మాత్రమే తీశాడు. వేలంలో అమ్ముడుపోకపోవడంపై శార్దూల్ గతంలో స్పందిస్తూ.. "క్రికెట్‌లో ఇలాంటివి జరుగుతుంటాయి. వేలంలో అది నాకు ఒక చెడ్డ రోజు. లక్నో జట్టులో బౌలర్లకు గాయాలవడంతో వారే నన్ను మొదట సంప్రదించారు. జహీర్ ఖాన్ వంటి లెజెండ్ ఉన్నప్పుడు నేను అంగీకరించాల్సి వచ్చింది. క్రికెట్‌లో ఇలాంటి ఎత్తుపల్లాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు.శార్దూల్ ట్రేడ్‌తో ముడిపడిన మరో ఆటగాడు అర్జున్ టెండూల్కర్. సచిన్ టెండూల్కర్ కుమారుడైన అర్జున్ 2023లో ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసి, ముంబై ఇండియన్స్ తరఫున ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడి కేవలం 3 వికెట్లు మాత్రమే తీశాడు. ఐపీఎల్ 2025 వేలంలో అతడిని ముంబై ఇండియన్స్ రూ. 30 లక్షల కనీస ధరకు తిరిగి కొనుగోలు చేసింది. ముంబై ఇండియన్స్ ఎప్పుడూ ట్రేడింగ్ విషయంలో చురుకుగా ఉంటుంది. శార్దూల్ లాంటి అనుభవజ్ఞుడైన ఆల్‌రౌండర్‌ను దక్కించుకోవడం ద్వారా తమ ఫాస్ట్ బౌలింగ్, లోయర్ ఆర్డర్ బ్యాటింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాలని ముంబై ఇండియన్స్ చూస్తోంది.

# తెర మీద స్టార్స్ చిందులు.. సీట్లలో ఫ్యాన్స్ ఏమవుతారో..?



తెలుగు తెర మీద ఈమధ్య మల్టీస్టారర్స్ ఎక్కువగానే వస్తున్నాయి. ఫ్యాన్స్ ని ఖుషి చేసేలా క్రేజీ కాంబినేషన్స్ సెట్ చేస్తున్నారు మేకర్స్. ముఖ్యంగా సీనియర్ స్టార్స్ కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటే ఆ కిక్ వేరేలా ఉంటుంది. అలాంటివి కూడా చేసి చూపిస్తున్నారు. లేటెస్ట్ గా మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో విక్టరీ వెంకటేష్ కూడా ఒక క్రేజీ రోల్ చేయబోతున్నారు. ఈమధ్యనే చిరంజీవి, వెంకటేష్ కి సంబందిచిన సీన్స్ షూట్ చేశారట.సినిమాలో వెంకటేష్ సెకండ్ హాఫ్ లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇస్తారని తెలుస్తుంది. ఐతే చిరు, వెంకీ ఇద్దరు అలా కలిసి కనిపించడమే కాదు కలిసి స్టెప్పులు కూడా వేస్తారని తెలుస్తుంది. మన శంకర వరప్రసాద్ గారులో చిరంజీవి, వెంకటేష్ కలిసి ఒక క్రేజీ సాంగ్ చేస్తున్నారట. ఈ సాంగ్ కచ్చితంగా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని టాక్. భీంస్ సిసిరోలియో మ్యూజిక్ సారథ్యంలో ఇప్పటికే మన శంకర వరప్రసాద్ నుంచి వచ్చిన మీసాల పిల్ల సూపర్ హిట్ కాగా ఈ స్టార్స్ ఇద్దరు కలిసి చేసే సాంగ్ కూడా అదిరిపోతుందట.చూస్తుంటే అనిల్ రావిపూడి గట్టి ప్లానింగ్ తోనే వస్తున్నాడని అనిపిస్తుంది. మన శంకర వరప్రసాద్ సినిమాలో చిరంజీవి రోల్ కూడా మరోసారి ఫ్యాన్స్ కి వింటేజ్ స్టైల్ ని గుర్తు చేస్తుందని అంటున్నారు. సినిమాలో చిరంజీవే హైలెట్ అని అనుకుంటుంటే దానికి తోడుగా వెంకటేష్ కూడా మరో హైలెట్ గా నిలుస్తారట. తెర మీద ఈ ఇద్దరు స్టార్స్ కలిసి చేసే హంగామాకి సీట్లలో కూర్చున్న ఫ్యాన్స్ కి ఐ ఫీస్ట్ గ్యారెంటీ అని చెప్పొచ్చు.మన శంకర వరప్రసాద్ గారుసినిమా సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. సంక్రాంతి బరిలో స్టార్ సినిమాలు పోటీ ఉండనుంది. ప్రభాస్ రాజా సాబ్ తో పాటు రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తితో వస్తున్నాడు. వీరితో పాటు నవీన్ పొలిశెట్టి అనగనగా ఒకరాజు, శర్వానంద్ నారి నారి నడుమ మురారి వస్తుంది. ఈ సినిమాల మధ్య ఏది సంక్రాంతికి విజయ పతాకాన్ని ఎగరవేస్తుంది అన్నది చూడాలి.పొంగల్ రేసులో వస్తున్న ప్రతి సినిమా దేనికదే ప్రత్యేకంగా ఉన్నాయి. ఐతే ఓవరాల్ గా అన్ని సినిమాలు కూడా ఫ్యామిలీ ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేయడమే మెయిన్ టార్గెట్ తో వస్తున్నాయి. చిరు సినిమాతో పాటే నవీన్, రవితేజ, శర్వానంద్ సినిమాలు ఎంటర్టైనింగ్ మోడ్ లో వస్తుండగా రాజా సాబ్ ఒక్కటే థ్రిల్లర్ జోనర్ లో ఎంటర్టైన్ చేయాలని వస్తుంది.

# అఖండ 2 బుకింగ్స్.. 22 రోజుల ముందే ఇలా..



నటసింహం బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2' కోసం ఫ్యాన్స్ ఏ రేంజ్‌లో వెయిట్ చేస్తున్నారో తెలిసిందే. ఇక డిసెంబర్ 5న ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ కానుండగా, మేకర్స్ ఇండస్ట్రీ రూల్స్‌కు భిన్నంగా, చాలా ముందుగానే ప్రమోషన్స్, బిజినెస్ డీల్స్ క్లోజ్ చేస్తున్నారు. దానికి తగ్గట్టే, ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'అఖండ 2' హడావిడి అప్పుడే మొదలైంది.సినిమా రిలీజ్‌కు ఇంకా 22 రోజులు టైమ్ ఉన్నా, యూఎస్‌ఏలో అడ్వాన్స్ బుకింగ్స్ అఫీషియల్‌గా ఓపెన్ చేసేశారు. ఇది సాధారణంగా రిలీజ్‌కు వారం, పది రోజుల ముందు స్టార్ట్ అయ్యే ప్రాసెస్. కానీ, 'అఖండ' బ్రాండ్‌పై ఉన్న నమ్మకంతో డిస్ట్రిబ్యూటర్లు చాలా ముందుగానే షోలను లిస్ట్ చేశారు.లేటెస్ట్ ట్రేడ్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ 22 రోజుల ముందు ఓపెన్ చేసిన బుకింగ్స్‌తోనే 'అఖండ 2' 41,839 డాలర్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసింది. ఇప్పటికే 132 లొకేషన్లలో, 394 షోలకు గాను 1442 టికెట్లు అమ్ముడయ్యాయి. ఇది ఫైనల్ నంబర్ కాదు, కానీ రిలీజ్‌కు మూడు వారాలకు పైగా సమయం ఉండగా ఈ నంబర్ రిజిస్టర్ అవ్వడం చూస్తుంటే ఫ్యాన్స్‌లో క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పవచ్చు.ఈ రేంజ్ ఎర్లీ బుకింగ్స్‌కు కారణం.. 'అఖండ' మొదటి భాగం క్రియేట్ చేసిన ఇంపాక్టే. అప్పట్లో 'అఘోరా' క్యారెక్టర్, థమన్ బీజీఎం యూఎస్ ఆడియన్స్‌కు కూడా ఒక కొత్త 'పూనకం' లాంటి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చాయి. ఇప్పుడు ఆ మ్యాజిక్‌ను మళ్లీ చూడాలని వాళ్లు వెయిట్ చేస్తున్నారు. దానికి తోడు, రీసెంట్‌గా రిలీజైన "అఖండ తాండవం" సాంగ్ ప్రోమో కూడా ఈ హైప్‌ను మరింత పెంచింది.అయితే, ట్రేడ్ అనలిస్టుల ప్రకారం ఇది కేవలం శాంపిల్ మాత్రమే. అసలు సిసలు మాస్ బుకింగ్స్ జాతర ఇంకా మొదలవలేదు. సాధారణంగా ట్రైలర్ రిలీజ్ అయ్యాక, సినిమాకు వారం రోజులు ఉండగా అసలు ట్రెండ్ స్టార్ట్ అవుతుంది. కానీ, అంతకంటే ముందే 40%ఖ% డాలర్స్ మార్క్‌ను టచ్ చేయడం అనేది బాలయ్య స్టామినాకు, 'అఖండ' బ్రాండ్‌కు ఓవర్సీస్‌లో ఉన్న క్రేజ్‌కు ఒక పాజిటివ్ సిగ్నల్. బాలకృష్ణకు మెయిన్ మార్కెట్ ఎప్పుడూ తెలుగు రాష్ట్రాల్లోని మాస్ సెంటర్లే. కానీ, 'అఖండ'తో ఆ లెక్కలు మారిపోయాయి. ఇప్పుడు 'అఖండ 2'.. ఓవర్సీస్‌లో కూడా బాలయ్య కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్ ఇచ్చేలా కనిపిస్తోంది.

# 'కాంత' సెన్సార్.. సర్ ప్రైజ్ ప్యాకేజ్!



దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి కాంబినేషన్‌లో వస్తున్న పీరియాడిక్ డ్రామా 'కాంత' ఫీవర్ పీక్స్‌కు చేరింది. నవంబర్ 14న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ లాస్ట్ మినిట్‌లో, సినిమాకు సంబంధించిన ఫైనల్ అప్‌డేట్ వచ్చేసింది. 'కాంత' సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సినిమాలోని ఇంటెన్స్ డ్రామా, పీరియాడిక్ వైబ్‌ను దృష్టిలో ఉంచుకుని, సెన్సార్ బోర్డ్ ఈ చిత్రానికి %ఖ/ూ% సర్టిఫికేట్ జారీ చేసింది.దీంతో పాటు, సినిమా ఫైనల్ రన్‌టైమ్ కూడా లాక్ అయింది. 'కాంత' మొత్తం 2 గంటల 40 నిమిషాల నిడివితో ఉండబోతోంది. ఈ రన్‌టైమ్ చూస్తేనే, ఇది ఏదో పైపైన చెప్పే కథ కాదని, 1950ల నాటి ఆ పీరియాడిక్ వరల్డ్‌ను, ఇద్దరు ఆర్టిస్టుల మధ్య ఈగో కాన్ఫ్లిక్ట్‌ను డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ చాలా డీటెయిల్డ్‌గా, పవర్‌ఫుల్‌గా చూపించబోతున్నాడని క్లియర్‌గా అర్థమవుతోంది.ఇక సినిమా చూసిన సెన్సార్ వర్గాల నుంచి వస్తున్న ఇన్‌సైడ్ టాక్.. సినిమాపై అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్తోంది. ట్రైలర్‌లో మనం చూసినట్టుగానే, ఈ సినిమాకు అసలు బలం యాక్టింగట. ముఖ్యంగా, గురు శిష్యులుగా నటించిన దుల్కర్ సల్మాన్, సముద్రఖని మధ్య వచ్చే సీన్స్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని సమాచారం. ఇద్దరూ స్క్రీన్ మీద పోటా పోటీగా నటించేశారు అని, వాళ్ల మధ్య వచ్చే ఈగో క్లాష్ సీన్స్ ఆడియన్స్‌ను సీట్లకు కట్టిపడేస్తాయని అంటున్నారు.ఈ ఇద్దరు స్టార్స్ మాత్రమే కాదు, 'కుమారి' పాత్రలో నటించిన హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే కూడా తన పెర్ఫార్మెన్స్‌తో ఆశ్చర్యపరిచిందని టాక్. ఇది కేవలం గ్లామర్ రోల్ కాదని, ఆ ఇద్దరు పవర్‌హౌస్ యాక్టర్ల మధ్య, భాగ్యశ్రీ కూడా అంతే స్ట్రాంగ్‌గా నిలబడిందని, తన నటనతో ఆకట్టుకుందని తెలుస్తోంది.అయితే, అందరూ ఊహిస్తున్న దానికంటే పెద్ద సర్ప్రైజ్ ప్యాకేజ్ మరొకటి ఉందట. ఆ సర్ప్రైజ్ మరెవరో కాదు, ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరించిన రానా దగ్గుబాటి. రానా ఈ సినిమాలో ఒక కీలక పాత్ర పోషించినా, ఆ క్యారెక్టర్‌ను ఇప్పటివరకు ప్రమోషన్లలో ఎక్కడా రివీల్ చేయలేదు. ఆడియన్స్‌కు ఇది ఒక కంప్లీట్ సర్‌ప్రైజ్ ఎలిమెంట్‌గా ఉండబోతోందని, రానా ఎంట్రీ సినిమాకు మరో హైప్ ఇస్తుందని టాక్. ఫైనల్ గా 'కాంత' ఒక ఇంటెన్స్, పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ ఫీస్ట్‌గా ఉండబోతోందని ఈ రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇక మరికొన్ని గంటల్లో థియేటర్లలో ఈ బ్లాక్ అండ్ వైట్ డ్రామా ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM